RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 18 ఏప్రిల్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:269

## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు బ్రేక్... లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు

**రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు**

**బిల్లుకు వ్యతిరేకంగా 230 ఓట్లు**

**మూడింట రెండొంతుల మెజార్టీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు**




కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి లోక్‌సభలో ఊహించని, భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు శుక్రవారం సభలో వీగిపోయింది. లోక్‌సభ స్థానాలను పెంచడంతో పాటు, చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయాలని ప్రతిపాదించిన ఈ బిల్లు, అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించడంలో విఫలమైంది.

రెండు రోజుల పాటు జరిగిన వాడీవేడి చర్చ అనంతరం జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. సాధారణ మెజారిటీ లభించినప్పటికీ, రాజ్యాంగ సవరణకు తప్పనిసరి అయిన ప్రత్యేక మెజారిటీని పొందలేకపోవడంతో బిల్లు ఓటమి పాలైంది. ఈ బిల్లు ద్వారా లోక్‌సభలోని ప్రస్తుత 543 స్థానాలను 850కి పెంచాలని, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేశాక ఈ పెంపును అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనితో పాటే, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. బిల్లుపై జరిగిన చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా బలంగా తమ వాదనలు వినిపించారు. ఓటర్లు, ప్రజాప్రతినిధుల మధ్య నిష్పత్తిలో ఉన్న అసమానతను సరిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి అని ప్రభుత్వం పేర్కొంది. మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రతిపక్షాల వైఖరిని దేశంలోని మహిళలందరూ గమనిస్తున్నారని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా అడ్డుకుంటూ వస్తోందని, ఇప్పుడు కూడా అదే పనిచేస్తోందని అమిత్ షా ఆరోపించారు.

అయితే, ప్రభుత్వ వాదనను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మహిళా సాధికారత అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఎత్తుగడకు పాల్పడుతోందని విమర్శించాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుందని, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశాయి. దక్షిణాది రాష్ట్రాల గొంతును అణచివేసే ప్రయత్నమే ఈ బిల్లు అని విపక్షాలు ఆరోపించాయి. ఈ కీలక బిల్లు ఓటమి పాలవడంతో, దీనితో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మహిళా కోటాను విస్తరించే సవరణ బిల్లులను కూడా ముందుకు తీసుకువెళ్లబోమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఈ ఓటమి మోదీ ప్రభుత్వ శాసనపరమైన రికార్డులో ఒక అరుదైన వైఫల్యంగా నిలిచిపోతుంది. అదే సమయంలో, తమ వాదనకు విజయం లభించిందని ప్రతిపక్షాలు భావిస్తున్నప్పటికీ, చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆశిస్తున్న మహిళలకు మాత్రం రిజర్వేషన్ల కోసం నిరీక్షణ మరింత పెరిగింది. ఈ పరిణామంతో మహిళా రిజర్వేషన్ల భవిష్యత్తు మళ్లీ అనిశ్చితిలో పడింది.

## రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్నాం: రాహుల్ గాంధీ

**లోక్‌సభలో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ.. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు వీగిపోయింది**



బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు.. మెజారిటీకి 60 ఓట్ల దూరంలో ఓటమి

మహిళల పేరుతో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రను అడ్డుకున్నామన్న రాహుల్ గాంధీ

డెలిమిటేషన్‌తో రిజర్వేషన్లను ముడిపెట్టడాన్ని 'ఇండియా' కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది

కేంద్ర ప్రభుత్వానికి లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మహిళా రిజర్వేషన్ల చట్టానికి సవరణలు ప్రతిపాదిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 వీగిపోయింది. శుక్రవారం సభలో జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో ఓటమి పాలైంది. విపక్ష 'ఇండియా' కూటమి సభ్యులు ఐక్యంగా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.

ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో ఉన్న సభ్యులలో మూడింట రెండొంతుల మంది, అంటే 358 మంది సభ్యుల మద్దతు అవసరం. కానీ, ప్రభుత్వానికి 60 ఓట్లు తక్కువయ్యాయి. మహిళా రిజర్వేషన్ల అమలును భవిష్యత్తులో చేపట్టే డెలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియతో ముడిపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.

ఈ ఓటమిపై లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ, ఇది రాజ్యాంగం సాధించిన విజయమని అభివర్ణించారు. "సవరణ బిల్లు పడిపోయింది. మహిళల పేరుతో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి వారు రాజ్యాంగ విరుద్ధమైన ఉపాయాన్ని ఉపయోగించారు. భారతదేశం అది గమనించింది. 'ఇండియా' కూటమి దానిని ఆపింది. రాజ్యాంగానికి జై" అని ఆయన పేర్కొన్నారు. ఇది మహిళలకు సంబంధించిన బిల్లు కాదని, డీలిమిటేషన్ పేరుతో దక్షిణ, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర అని ఆయన ఆరోపించారు.

మరోవైపు, ఓటర్లు, ఎంపీల మధ్య నిష్పత్తిలో ఉన్న అసమతుల్యతను సరిదిద్దడానికే డీలిమిటేషన్ అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వాదించారు. సవరణ బిల్లు ఓటమితో, దీనికి సంబంధించిన మరో రెండు బిల్లులను కూడా ముందుకు తీసుకెళ్లబోమని ప్రభుత్వం ప్రకటించింది.

## డా. సర్వేపల్లి రాధా కృష్ణన్ కు సీఎం రేవంత్ నివాళులు



న్యూఢిల్లీ భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని అధికారిక నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారని, దేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఇతర ప్రతినిధులు ఉన్నారు.

**మహిళా బిల్లు వైఫల్యానికి బిజెపి పార్టీ దే బాధ్యత: కేటీఆర్ నిప్పులు**

వార్తా 2 లో

## రాహుల్ గాంధీ, ఖర్గే ఒక జాతీయ విపత్తును అడ్డుకున్నారు: రేవంత్ రెడ్డి

**భారతదేశ చరిత్రలో సువర్ణదినంగా పేర్కొన్న రేవంత్ రెడ్డి**

**నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన వారికి ధన్యవాదాలు తెలిపిన సీఎం**

**స్టాలిన్, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్ సహా పలువురికి ధన్యవాదాలు తెలిపిన సీఎం**

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ (డీలిమిటేషన్) బిల్లు వీగిపోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక రోజని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు.

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై ఓ జాతీయ విపత్తును నివారించాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా అభివర్ణించిన ఆయన, వాటిని ఓడించేందుకు ఐక్యంగా నిలిచిన మిత్రపక్షాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రే, లాలూ ప్రసాద్ యాదవ్, హేమంత్ సోరెన్, ఫరూక్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్, కమ్యూనిస్టు పార్టీల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విపత్కర పరిస్థితుల్లో విపక్షాలన్నీ కలిసికట్టుగా నిలబడ్డాయని కొనియాడారు. చివరగా 'జై హింద్' అంటూ తన పోస్టును ముగించారు.

## మీకు మహిళల ఉసురు తగులుతుంది: విపక్షాలపై అమిత్ షా ఫైర్



మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భవిష్యత్ ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని, వారి ఉసురు మీకు తగులుతుందని హెచ్చరించారు. బిల్లును తిరస్కరించడం మహిళలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. బిల్లు వీగిపోయిన అనంతరం గెలిచామంటూ నినాదాలు చేయడం అత్యంత హేయమైన చర్య అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ఇది తిరస్కరణకు గురైంది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కావడంతో ఇది వీగిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓటింగ్ సమయంలో సభలోనే ఉన్నారు.ఈ పరిణామంపై అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు మహిళా వ్యతిరేక వైఖరితో బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల దక్షిణ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని ఆయన స్పష్టం చేశారు.

## 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి...

**5 శాతం నూకతో బాయిల్డ్ రైస్ సరఫరాకు సిద్ధం...**

**పాత బకాయిలు రూ.1,468.96 కోట్లు విడుదల చేయండి...**

**పోషకాహార బియ్యం పంపిణీని పునఃప్రారంభించండి**

**కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి**

ఢిల్లీ: యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషిని ఆయన నివాసంలో సీఎం, రాష్ట్ర మంత్రి శుక్రవారం ఉదయం కలిశారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణలో పండే యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలంగా ఉంటుందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించిమొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.



2014-15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ పోషకాహార బియ్యాన్ని (ఖీ=ఖ) పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేసేవారని... ఇటీవల దానిని నిలిపివేసినందున వెంటనే దానిని పునఃప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాబలం

18 ఏప్రిల్ 2026 శనివారం

# బ్యారేజీ పునరుద్ధరణ పనులు వేగవంతం

## కార్పొరేట్ ప్రపంచంలో భద్రతా లోపాలు..

ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్నాయి.. ఐపీఎల్ సీజన్ జరుగుతోంది.. గల్ఫ్ శాంతి చర్చలు చర్చనీయాంశంగా మారాయి. నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)లో సహోద్యోగులు తమను బెదిరించి, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎనిమిది మంది మహిళలు ఆరోపించారు.నిందితులపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదుచేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నిందితుల్లో టీసీఎస్‌లో పనిచేసే హెచ్ఆర్ ఉద్యోగులు, డెలివరీ పార్ట్‌నర్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.బలవంతం చేయడం, లైంగిక వేధింపులు, పెళ్లి పేరుతో మోసం చేయడం, మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం వంటి అనేక ఆరోపణలను బాధితులు చేశారు.ఈ కేసులో ఒక మహిళతో సహా మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారు, మరో నిందితురాలు పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన ఉద్యోగులను కంపెనీ సస్పెండ్ చేసింది. తనిఖీల్లో సహకరిస్తున్నామని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ కేసులో నమోదైన మొదటి ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. బాధితురాలికి 2022లో నిందితుడితో పరిచయం ఏర్పడింది. నిందితుడు ఆమె స్నేహితుడే. ఇద్దరూ ఒకే కాలేజీలో చదువుకున్నారు, తరచుగా కలుస్తుండేవారు. తాను పనిచేస్తున్న కంపెనీలోనే ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తానని నిందితుడు హామీ ఇచ్చారు2022 జులైలో శారీరక సంబంధం కోరుతూ ఆ మహిళపై నిందితుడు ఒత్తిడి తెచ్చారు. అభ్యంతరం తెలపడంతో పెళ్లి ప్రతిపాదన తెచ్చారు. ఆలోచించి తన నిర్ణయం చెబుతానని ఆమె బదులిచ్చారు.అయితే, కాలేజీ అయిపోయిన తర్వాత తరచూ ఆమెను కలవడానికి పిలిచేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత తను పనిచేసే టీసీఎస్ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని నిందితుడు సూచించారు. ఆపై ఆమె కంపెనీలో అసోసియేట్ పోస్టుకు ఎంపికయ్యారు.ఒకే కంపెనీ కావడంతో అక్కడ కూడా వారు తరచుగా కలుస్తూ ఉండేవారు.ఈ కంపెనీలోనే నిందితుడికి పరిచయమున్న ఒక పురుష, ఒక మహిళా ఉద్యోగితో బాధితురాలికి పరిచయం ఏర్పడింది.వీరు నలుగురు తరచూ కలిసి ఉండేవారు. క్యాంటీన్‌కు లేదా బయట తిరగడానికి కలిసి వెళ్లేవారు. ఈ సమయంలో నిందితుడు, మిగిలిన ఇద్దరు కలిసి బాధితురాలితో 'నీ మతం చెడ్డది, మా మతం మంచిది' అని చెబుతుండేవారు. ఆమె మతం గురించి చెడుగా మాట్లాడేవారు.2024 ఆగస్టులో నిందితుడు ఈ బాధితురాలిని ఒక రిసార్ట్‌కు తీసుకువెళ్లి అక్కడ బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకున్నారు.ఆ తర్వాత వారిద్దరి సంబంధం గురించి కుటుంబ సభ్యులకు చెబుతానని బెదిరిస్తూ ఆయన కంపెనీ స్నేహితుడు కూడా బాధితురాలిని నుంచి శారీరక సంబంధం కోరారు.ఇద్దరు పురుష స్నేహితులు కలిసి, బాధితురాలి మతం చెడ్డదని, వారి మతాన్ని స్వీకరించాలని చెబుతుండేవారు. దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడానికి ప్రయత్నించేవారు. ఈ క్రమంలోనే ఆమెతో సాన్నిహిత్యం పెంచుకోవడానికి కూడా ప్రయత్నిస్తుండేవారు.తర్వాత 2026 ఫిబ్రవరిలో ఒక మహిళ నుంచి బాధితురాలికి ఫోన్ వచ్చింది. ఆ మహిళ నిందితుడి భార్య అని, వారికి ఇద్దరు పిల్లలున్నారని తెలిసింది.దీంతో, "మొదటి భార్య ఉండగా నన్ను ఎందుకు మోసం చేశావు?" అని నిందితుడిని బాధితురాలు ప్రశ్నించారు. దానికి నిందితుడు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. "నీతో పెళ్లికి నాకెప్పుడూ ఆసక్తి లేదు" అన్నారాయన.ఇలా నిందితుడు, ఆయన స్నేహితుడు, మరో మహిళా ఉద్యోగి కలిసి బాధితురాలి మతపరమైన మనోభావాలను కూడా దెబ్బతీశారు.నిందితుడు మొదటి పెళ్లిని దాచిపెట్టి, అబద్ధం చెప్పి, పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి బాధితురాలితో శారీరక సంబంధం పెట్టుకున్నారు. పదేపదే లైంగిక వేధింపులకు గురిచేశారు.డెలివరీ పార్ట్‌నర్‌గా ఉన్న నిందితురాలిపై వచ్చిన ఆరోపణలను ఆమె తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. వారు స్పందించగానే ఈ కథనాన్ని అప్‌డేట్ చేస్తాం.ఇదే సమయంలో ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ కార్యాలయంలో 2020 నుంచి సాగుతున్న లైంగిక వేధింపులు, బలవంతపు మతమార్పిడి యత్నాలు బయటపడ్డాయి. ఇవి ఇప్పుడు ఐటీ ఉద్యోగాలు చేసే యువతుల తల్లిదండ్రుల్లో గుబులు రేపుతున్నాయి. ఉద్యోగ అవకాశం చూపి యువతులను లొంగదీసుకోవడం, మతపరమైన వేధింపులకు గురిచేయడం, సామూహిక అత్యాచారాలు జరగడం వంటి ఘోరాలు వెలుగుచూశాయి.ముంబై పోలీసులు 40 రోజుల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించి ఈ ఘోరాన్ని బయటపెట్టారు. ఏడెనిమిది మంది మహిళా పోలీసులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా టీసీఎస్‌లో చేర్పించి, హెచ్ఆర్ విభాగంలో పనిచేసే మహిళా ఉద్యోగిని ట్రాప్ చేశారు. వాట్సాప్ గ్రూపులు, మతపరమైన సందేశాలు, బాధితుల వాంగ్మూలాలు ఆధారంగా ఆరుగురు పురుష ఉద్యోగులు, ఒక మహిళా హెచ్ఆర్ అధికారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఆసిఫ్ అన్సారీ, షఫీ షేక్, దానిష్, షారుఖ్ ఖురేజీ, రెజా రహ్మాన్, తౌసీఫ్ అత్తర్ ఉన్నారు. వీరు కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ నడుపుతూ, హిందూ యువతులను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, పెళ్లి చేసుకుంటామని మాటిచ్చి, లైంగికంగా వేధించారు. హిందూ దేవుళ్లపై అసభ్యకరంగా మాట్లాడడం, రంజాన్‌లో రోజా పాటించమని బలవంతం చేయడం, బీఫ్ తినిపించడం వంటి ఘోరాలు జరిగాయి.ఒక హిందూ యువతి ఇంజినీరింగ్ పూర్తి చేసి టీసీఎస్‌లో చేరింది. సీనియర్ ఉద్యోగి ఆమెపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. తర్వాత ఆమెకు మెహరీన్ అనే మహిళ ఫోన్ చేసి, ఆ ఉద్యోగి వివాహితుడని, తాను అతని భార్యనని తెలిపింది. దీంతో బాధితురాలు అతడిని నిలదీయగా, వేధింపులు మొదలయ్యాయి. కంపెనీలోని ఇంటర్నల్ కంప్లైంట్ సిస్టమ్‌లో ఫిర్యాదు చేసినా, ముస్లిం అధికారి 'ఇవన్నీ కామన్' అని తోసిపుచ్చారు. చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘోరం బయటపడింది. పోలీసులు ఆపరేషన్ చేయకపోయి ఉంటే, ఆ యువతి ఆక్రందన అరణ్యరోదనగా మిగిలేది. మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.నిందితుల అరెస్టు తర్వాత మూడు రోజులకు టీసీఎస్ ఒక ప్రకటన విడుదల చేసింది. అరెస్టయిన ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు తెలిపింది. కానీ వారి నేరాల గురించి, బాధితులకు జరిగిన అన్యాయం గురించి ఎలాంటి ప్రస్తావన చేయలేదు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామనే హామీ కూడా ఇవ్వలేదు.ఈ ఘటన కార్పొరేట్ ప్రపంచంలోని లోటుపాట్లను బయటపెట్టింది. బాధితురాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం ఇందుకు నిదర్శనం. హిందువులను లక్ష్యంగా చేసుకుని చేసిన వేధింపులు మతపరమైన వివక్షకు నిదర్శనం. మతపరమైన ప్రమేయం ఉన్న ఉద్యోగులు కీలక పదవుల్లో ఉంటూ ఇలాంటి చర్యలకు పాల్పడడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఏటా లక్షల మంది ఇంజినీరింగ్ పూర్తి చేసి, లక్షల వేతనం ఆశతో ఐటీ కంపెనీల్లో చేరుతున్నారు. కానీ టీసీఎస్ ఘటన తల్లిదండ్రుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఉద్యోగం పేరుతో పిల్లలు నరకం చూస్తుంటే, వారిని ఎలా కాపాడాలనే ప్రశ్న ఉత్పన్నమైంది.ఇలాంటి నేరాల్లో పాల్పడినవారిపై కఠిన చట్టాలు అమలు చేయాలి. కంపెనీల ఇంటర్నల్ కంప్లైంట్ సిస్టమ్‌లకు బయట స్వతంత్ర పర్యవేక్షణ అవసరం. ఉద్యోగ ప్రాంతాల్లో మతపరమైన ప్రస్తావనలు, ప్రచారాలు పూర్తిగా నిషేధించాలి. కంపెనీలు ఉద్యోగుల భద్రతకు బాధ్యత తీసుకోవాలి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఐటీ, కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి. ఉద్యోగం కోసం నగరాలకు వలస వచ్చిన యువతకు కార్పొరేట్ కంపెనీలు సురక్షిత ప్రాంతాలుగా ఉండాలి.

## నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

### వానాకాలం నాటికి పరీక్షలు



హైదరాబాద్, ఏప్రిల్ 17:కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ పునరుద్ధరణ పనులను పూర్తిగా శాస్త్రీయ విధానంలో, పారదర్శకంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ లో ఉన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ తో భేటి అయ్యారు. బ్యారేజీల రిపేర్లు, పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళిక ను చర్చించారు. గతంలో జరిగిన లోపాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న ముందు జాగ్రత్తలను వివరించారు. అన్ని కోణాల్లో నిపుణుల ఆధ్వర్యంలో ప్రస్తుతం పరీక్షలు చేపడుతున్న తీరుపై ఎన్ డీఎస్ ఏ ఛైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే తాను స్వయంగా బ్యారేజీలను సందర్శన కు వస్తానని చెప్పారు.

**దశలవారీగా శాస్త్రీయ పరీక్షలు**

బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిపుణుల సంస్థలను ప్రభుత్వం నియమించింది. డిజైనింగ్, టెస్టింగ్ సంస్థలు రంగంలోకి దిగాయి. డిజైన్‌కు ముందు అవసరమైన పరీక్షలు, అధ్యయనాలను సీడబ్ల్యూపీఆర్ఎస్ సంస్థ చేస్తుంది.

బ్యారేజీల పునరుద్ధరణ కోసం జీపీఆర్ (గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్) స్కానింగ్ , డ్రోన్ సర్వేలు, బోర్ హోల్స్ , జియోటెక్నికల్ , జియోఫిజికల్ పరీక్షలతో భూమి, అక్కడ నిర్మాణాల సామర్థ్యం ఎలా ఉందో తెలుసుకోనున్నారు.

**సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ**

వివిధ సంస్థల మధ్య సమన్వయం కోసం ప్రభుత్వం సెంట్రల్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఇరిగేషన్ శాఖ అధికారులు, సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధులు , డిజైనింగ్ సంస్థ ప్రతినిధులు, ఇతర టెక్నికల్ ఏజెన్సీలు సభ్యులుగా ఉన్నారు. పరీక్షలు సకాలంలో జరిగేలా చూడడం..

అవసరమైన డేటా సమయానికి అందించడం, అన్ని ఏజెన్సీలతో సమన్వయం చేసుకోవడం ఈ కమిటీ చూసుకుంటుంది. ఈ ప్రక్రియ అంతా సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగేందుకు, కేంద్ర స్థాయి నిపుణుల పర్యవేక్షణ కూడా ఉండే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అవసరమైతే ప్రత్యేక సాంకేతిక నిపుణుల బృందాన్ని కూడా ఇందులో చేర్చే అవకాశముంది.

**అన్ని కోణాల్లో విశ్లేషించి..**

ప్రస్తుతం బ్యారేజీల ఫౌండేషన్, కట్ ఆఫ్ వాల్ పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనా వేయనున్నారు. అన్ని రకాల పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాత, ఇప్పుడున్న నిర్మాణ లోపాలు గుర్తించి... పూర్తి సమాచారం విశ్లేషణల ఆధారంగా వాటికి అనుగుణంగా పునరుద్ధరణ పనులకు డిజైనింగ్ సంస్థ కొత్త డిజైన్లు సిద్ధం చేస్తారు. ఈ డిజైన్‌ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి పంపించి.. వాళ్ళు ఇచ్చే సూచనలు మార్గదర్శకాలకు అనుగుణంగా పునరుద్దరణ పనులకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ దేశంలో ప్రాజెక్టులు, బ్యారేజీల భద్రతను నిరంతరం పర్యవేక్షించే బాధ్యత కలిగిన చట్టబద్ధమైన సంస్థ.

**వానాకాలం ముందే పరీక్షలు**

రానున్న మూడు నాలుగు నెలల్లో (వర్షాకాలం ముందు) అన్ని పరీక్షలు పూర్తి చేసి, డిజైన్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్షాకాలం తరవాత పునరుద్ధరణ పనుల ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది.

**దీర్ఘకాలిక మనుగడ లక్ష్యం**

పునరుద్ధరణ పనులు పూర్తిగా శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం అమలు చేసి, భవిష్యత్తులో 50 నుంచి 100 ఏళ్ల పాటు బ్యారేజీలు సురక్షితంగా భద్రంగా ఉండేలా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**బ్యారేజీలను శాస్త్రీయ పద్దతుల్లో బాగు చేస్తం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

గత ప్రభుత్వ లోపాల వల్ల దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను శాస్త్రీయ పద్ధతుల్లో బాగు చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం ఎన్ డీఎస్ ఏ, సీడబ్లూసీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఐఐటి ముంబయిలోని నిపుణుల సహకారంతో అత్యధునాతన పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఈ నెలాఖరులోగా భూసార పరీక్షలు పూర్తి చేసి, వర్షాకాలం తర్వాత శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. పారదర్శకత కోసం ప్రత్యేక కో ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బ్యారేజీలను క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.

## మహిళా బిల్లు వైఫల్యానికి బిజెపి పార్టీ దే బాధ్యత: కేటీఆర్ నిప్పులు

### డీలిమిటేషన్ అంశాన్ని ముడి పెట్టడంతోనే బిల్లు వీగిపోయింది



బి ఆర్ ఎస్ తో సహా అన్ని పార్టీలు మహిళా రిజర్వేషన్లకు సానుకూలంగా ఉన్నా... బిజెపి రాజకీయంతోనే బిల్లు వీగింది

ఇప్పటికైనా వెంటనే డీలిమిటేషన్ అంశంతో సంబంధం లేకుండా మహిళలకు రిజర్వేషన్లు వచ్చేలా కొత్త బిల్లు తీసుకువచ్చి బిజెపి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. బిజెపి పన్నిన కుటిల రాజకీయాల వల్లే దేశంలోని మహిళా లోకానికి దక్కాల్సిన రిజర్వేషన్లు వెంటనే దక్కకుండా పోయాయని మండిపడ్డారు. బిఆర్ ఎస్ సహా దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు పలికినప్పటికీ, డీలిమిటేషన్ పేరుతో కావాలనే చిక్కుముళ్లు తెచ్చిపెట్టి బిల్లు విఫలమయ్యేలా చేసింది బిజెపి అని ఆయన ధ్వజమెత్తారు. మహిళా సాధికారతపై బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నేటి పరిణామాలతో తేలిపోయిందని ఎద్దేవా చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అనవసరంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంతో ముడిపెట్టడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. "ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లతోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేసి ఉంటే ఎటువంటి సమస్య వచ్చేది కాదు. కానీ మహిళల రిజర్వేషన్ల అంశాన్ని ముడిపెట్టి దేశ మహిళల భుజాల మీద నుంచి దక్షిణాది రాష్ట్రాల గొంతు కోయాలని బిజెపి చూసింది" అని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను, డీలిమిటేషన్ పర్యవసానాలను పట్టించుకోకుండా మొండిగా ముందుకు పోవడంతో ఒక చారిత్రక అవకాశం జారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**బిజెపి రాజకీయ స్వార్థానికి మహిళలు బలి**

మహిళా రిజర్వేషన్ల పేరుతో బిజెపి ఆడిన నాటకాన్ని దేశ ప్రజలు కళ్లారా చూశారని కేటీఆర్ అన్నారు. కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం మహిళలను వాడుకుని, ఇప్పుడు వారిని వెన్నుపోటు పొడిచిన పార్టీగా బిజెపి చరిత్రలో నిలిచిపోతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి తన నిజాయితీని నిరూపించుకోవాలంటే, డీలిమిటేషన్ నిబంధన లేకుండా కేవలం మహిళా రిజర్వేషన్ల కోసమే ఒక కొత్త బిల్లును ప్రవేశపెట్టి, రానున్న ఎన్నికల నుంచే దాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశంలోని అనేక పార్టీలు డిలిమిటేషన్ అనే అంశం అత్యంత సంక్లిష్టమైనదని...ప్రస్తుత విధానంలో దక్షిణ భారత దేశానికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గడం ప్రమాదకరమని స్పష్టంగా చెప్పిన విషయాన్ని బిజెపి గుర్తించాలన్నారు. ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిగణలోకి తీసుకుని డీలిమిటేషన్ అంశం పైన విస్తృతమైన చర్చ, సంప్రదింపులు చేపట్టాలన్నారు. డీలిమిటేషన్ అంశం పైన మొండిగా ముందుకు పోవడం కుదరదనే విషయం ఈరోజు లోక్సభలో జరిగిన పరిణామాలను బట్టి బిజెపి గుణపాఠం నేర్చుకోవాలని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు తెలంగాణ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల పెంపు అనేది మా హక్కు అని కేటీఆర్ గుర్తుచేశారు. జమ్మూ కాశ్మీర్, అస్సాం రాష్ట్రాల్లో దేశవ్యాప్త డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా సీట్ల పెంపు చేపట్టిన కేంద్రం, తెలంగాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. మహిళా బిల్లుతో , దేశవ్యాప్త డీలిటేషన్ అంశం సంబంధం లేకుండా, తెలంగాణ అసెంబ్లీ సీట్లను 2028 లోపు పెంచేలా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రత్యేక బిల్లు తీసుకురావాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయం...

### మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు..



131 వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయం...

చట్ట విరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లు తెచ్చేందుకు ప్రయత్నించిన బీజేపీ కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుంది.

బీజేపీ ప్రభుత్వం డి లిమిటేషన్ ను అమలు చేసేందుకు ఉత్తర భారతానికి ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ది పొందడానికి చేసిన రాజకీయ ఎత్తుగడ దెబ్బతిన్నది..

బిల్లు వీగిపోవడం తో బీజేపీ ప్రభుత్వ నియంత పోకడలకు అడ్డు పడింది.

మహిళలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2023 లో తెచ్చిన చట్టానికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది.

ఈ చట్ట సవరణ పేరుతో 2029 లోనే మహిళ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెబుతూ దొంగ చాటుగా డీ లిమిటేషన్ అమలు చేసుకునేందుకు బీజేపీ చేసిన కుట్రలు వీగిపోయాయి..

దేశ వ్యాప్తంగా కుల ఘనన చేసిన తర్వాత చట్ట సవరణ చేయాలని కాంగ్రెస్ చేసిన డిమాండ్ నెగ్గింది..

ఇది ప్రజాస్వామ్య విజయం.. మహిళ రిజర్వేషన్లు ఇంతకుముందు కాంగ్రెస్ చట్ట రూపం చేసింది..

బీజేపీ మహిళ వ్యతిరేకి కాబట్టి 2023 లో మహిళ బిల్లు ఆమోదం పొందిన అమలు చేయలేదు.


దేశానికి తొలి మహిళ ప్రధాని మంత్రి చేసిన ఘంటా కాంగ్రెస్ పార్టీ ది.

గతంలోనే ఆమోదం పొందిన మహిళా బిల్లును మళ్లీ తెచ్చిన డి లిమిటేషన్ బిల్లు తో మహిళలకు బీజేపీ అన్యాయం చేసింది.

ఎవరితో సంప్రదించకుండా డి లిమిటేషన్ బిల్లు తెచ్చి బీజేపీ మూల్యం చెల్లించుకుంది.

మహిళా బిల్లు కు కట్టుబడిన కాంగ్రెస్ దాని అమలు కోసం బీజేపీ పై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమిస్తూంది

## జిల్లా హాస్పిటల్లను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్స్ కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఈ మేరకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ ( డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ డి సి హెచ్ ఎస్) బలోపేతం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశం, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన, సెక్రెటరీయర్టులో శుక్రవారం జరిగింది, ఈ సమావేశంలో జెడి ముఖ్య కార్యదర్శి, మహేష్ దత్త ఎక్క, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చెంగ్తూ, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ ఛైర్మన్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టిజీఎంఎస్ ఐడిసి అండ్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సత్యనారాయణ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబికానాధ శర్మ కు సన్మానము




కామా రెడ్డి ఏప్రిల్ 27 శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో కామారెడ్డి వివేకానంద కాలని లోని నల్లహనుమన్ దేవాలయ ప్రాంగణము లో శ్రీ బచ్చు ప్రదీప్ అంబిక పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నవని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు 8143390588 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీ సౌభాగ్యవతి అంబిక ప్రదీప్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శివార్చన పార్థివలింగార్చన చేయడము,చేయించడం మా గురువు గారి ఆశీర్వాద బలము తో ఇంత వైభముగ జరిగినది అని అన్నారు.మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు మరియు దేవస్థాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ కొండ అశోక్ , కమిటీ సభ్యులు తమ్మిశ్రీనివాస్ తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిర అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

## బీసీ మహిళలకు చట్టసభలో సబ్ కోట ఏర్పాటు చేయాలి

## న్యూ డిల్లి తెలంగాణ భవన్లో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో నిరసన



న్యూ డిల్లి ఏప్రిల్ 17(ఎక్స్ ప్రెస్ న్యూస్) తెలంగాణ భవన్లో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బీసీలకు మహిళలకు మహిళా రిజర్వేషన్లు సబ్ కోట ఏర్పాటు చేయాలని చట్టసభలో రిజర్వేషన్ కల్పించాలని నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి, మాజీ పీసీసీ ప్రెసిడెంట్ ఎంపీ మాజీ హనుమంతరావు , మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై పార్లమెంట్లో బి సి మహిళలకు సబ్కోట్ ఏర్పాటు చేయాలని చేయనీడలో బి సి మహిళా రిజర్వేషన్ పత్రాలను తుంచి వేయడమైనది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కేసిన శంకర్ రావు ప్రధాన కార్యదర్శి.మహిళా సంఘం అధ్యక్షురాలు తెలంగాణ మనీ మంజరి , గుజ్జ కృష్ణ , తాటికొండ విక్రమ్ గౌడ్ , శ్యామ్ కుర్మా , లింగం గౌడ్ బీసీ కుల సంఘాల ప్రధాన కార్యదర్శి వలబోజు నరసింహ చారి కాలేజ్ జగన్నాధం సుజాత విజయలక్ష్మి తారకేశ్వరి తండోపతండాలుగా ఢిల్లీకి వచ్చి నిరసన తెలిపే తెలియజేశారు కనివిని ఎరుగని పద్ధతిలో ఢిల్లీలో రెండు రోజులు ధర్నా నిర్వహించి బీసీ మహిళలకు చట్టసభలో సబ్ కోట ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేయడమైనది అన్ని రాష్ట్రాల ప్రతినిధులు మహిళా సంఘాలు పాల్గొన్నారు



## ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తూ నాలుగో సారి అధికారంలోకి రావడానికి యత్నిస్తున్నబీజేపి

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైద్రాబాద్ ఏప్రిల్ 17 :బీజేపీ చేస్తున్న హిస్సా చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పార్లమెంట్లో పోరాడుతున్నారు

ప్రజలంతా ఈ విషయంలో అప్రమత్తమై ఆయనకు మద్దతుగా నిలవాలని

సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు నిచ్చారు

ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తూ నాలుగో సారి అధికారంలోకి రావడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది

మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. ఇందులో లోపాలు ఉన్నాయి, సరిదిద్దాలని రాహుల్ గాంధీ పార్లమెంట్ లో పోరాడుతున్నారుదేశప్రజల స్వేచ్ఛా, స్వాతంత్రాలను అంచెలంచెలుగా లాగేసుకునే ప్రయత్నం బిజెపి చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీపోరాడుతున్నారుడీలిమిటేషన్ బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి ర్యాలీఅనంతరం డీలిమిటేషన్ బిల్లు ప్రతులను జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు దగ్ధం చేసారు.

## కలివేరులో ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చేయండి

## ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర

చర్ల మండలం కలివేరు గ్రామ పంచాయతీలో ఆదివాసీ మహిళల పేరిట ఇసుక సొసైటీ ఏర్పాటు చేయాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర డిమాండ్ చేశారు.రాజు దొర మాట్లాడుతూ ఈ సొసైటీ ద్వారా ఆదివాసీ మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ, భద్రాచలం ఐటిడిఏ ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సహకారం లేకపోతే ఆదివాసీ మహిళలు ప్రైవేట్ కాంట్రాక్టర్లు, బినామీలు, బ్రోకర్లు, గిరిజనేతరుల ఆధారంగా మోసాలకు గురవుతారని హెచ్చరించారు. ఈ విషయంపై భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

# సచివాలయ ఉద్యోగులకు శాపం.. ఆర్టీసీ కార్మికులకు ద్రోహం

### రేవంత్ రెడ్డికి మాత్రం కేవలం పబ్లిసిటీ వ్యామోహం!

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

హైద్రాబాద్ ఏప్రిల్ 17 తెలంగాణలో పాలన గాలికి.. కాంగ్రెస్ అరాచకంలో సామాన్య ప్రజలు, కార్మికులు, చివరకు ప్రభుత్వ ఉద్యోగులు కూడా రోడ్లెక్కి నిరసన తెలపాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు ఆవేదన కలిగిస్తున్నాయి. ప్రజా సమస్యలు పరిష్కరించే నిలయం సెక్రటేరియట్ లోనే ఇవాళ ఉద్యోగులు 'భోజన విరామ నిరసన' చేస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అసమర్థంగా ఉందో అర్థమవుతోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు. పీఆర్సీ అమలు లేదు, పెండింగ్ డీఏలు రావు, హెల్త్ కార్డులు పనిచేయవు. చివరకు కాంగ్రెస్ పార్టీలో మేనిఫెస్టోలో పెట్టిన ఓపీఎస్ (పాత) హామీని కూడా గాలికొదిలేశారు. సచివాలయ ఉద్యోగులకే దిక్కులేకపోతే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?



రాష్ట్రంలో న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్లెక్కిన తెలంగాణ సచివాలయ ఉద్యోగుల 'భోజన విరామ నిరసన'కు, అలాగే ఈ నెల 22 నుంచి సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తోందని టిలిపారు. ఉద్యోగ, కార్మిక వర్గాల హక్కుల సాధన కోసం బీజేపీ ఎప్పుడూ ముందుండి పోరాడుతుంది.

అటు ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం, విలీనం కోసం ఏప్రిల్ 22 నుంచి సమ్మెకు వెళ్తున్న ఆర్టీసీ కార్మికులను చూసి ప్రభుత్వం వణికిపోతోంది. అందుకే కొన్ని జేఏసీలో లేని సంఘాలతో లాలూచీ పడి, కార్మికుల ఐక్యతను దెబ్బతీయాలని రేవంత్ రెడ్డి సర్కారు కుట్రలు చేస్తోంది. గతంలో కూడా ఇలాగే కార్మికులను మోసం చేశారు. పీఆర్సీ, ఏరియర్స్ అడిగితే కుట్రలు చేస్తారా? మీ అసమర్థతకు ఆర్టీసీ కార్మికుల కుటుంబాలను బలి చేస్తారా? అని ప్రశ్నించారు.

రాష్ట్రమంతా సమ్మెల బాట పట్టినా, ఉద్యోగులు ఆందోళనలో ఉన్నా సీఎం రేవంత్ రెడ్డికి మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు. ఆయనకు కేవలం తన 'వ్యక్తిగత ఇమేజ్' బిల్డింగ్ మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద లేదు. జాతీయ నాయకుడిగా ఎదగాలనే ఆరాటంతో, దేశాన్ని విడగొట్టేలా 'నార్త్ వర్సెస్ సౌత్' అంటూ విషం చిమ్ముతున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ గారు మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక చట్టం తీసుకొస్తుంటే.. దాన్ని అడ్డుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని వితండవాదాన్ని తెరపైకి తెస్తున్నారు. డీలిమిటేషన్ పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ, మహిళల హక్కులకు గండికొట్టాలని చూడటం దుర్మార్గం. ఒకవైపు తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే.. ముఖ్యమంత్రి మాత్రం ఢిల్లీ పర్యటనలు, రాజకీయ వక్రీకరణలు, ప్రాంతీయ విద్వేషాలు రచ్చగొట్టడంలో మునిగిపోయారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని, ఆర్టీసీ కార్మికుల సమ్మెకు కారణమైన సమస్యలను పరిష్కరించాలనిబిజెపి ఎన్.రాంచందర్ రావు బిజెపి డిమాండ్ చేసారు.

# తెలంగాణ గౌరవం, ఆత్మగౌరవం, ప్రజల త్యాగాలను అవమానించే ఎలాంటి ప్రయత్నాన్నైనా కాంగ్రెస్ పార్టీ తట్టుకోదు.మోత రోహిత్ ముదిరాజ్



ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్లి ఆధ్వర్యంలో తెలంగాణ గన్ పార్క్ ( అమరవీరుల స్తూపం)వద్ద భారీ ధర్నా నిర్వహించబడింది. బీజేపీ ఎంపీ *Tejasvi ాబతీఖులి తెలంగాణ ఆవిర్భావాన్ని భారతదేశం నుండి పాకిస్థాన్ విభజన తో పోల్చి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మోత రోహిత్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేది యాదృచ్ఛికంగా ఏర్పడింది కాదు, దశాబ్దాల పాటు జరిగిన పోరాటం, త్యాగాల ఫలితమని తెలిపారు. *Sonia Gandhi* గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పంతో తెలంగాణ సాధ్యమైందని చెప్పారు. ఈ చరిత్రను అవమానించడం అసహనీయమని పేర్కొన్నారు. వెంటనే తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు ఈ వ్యాఖ్యలను ఖండించకపోతే లేదా క్షమాపణ కోరించకపోతే తక్షణమే రాజీనామా చేయాలని హెచ్చరించారు. "తెలంగాణ గౌరవాన్ని కాపాడలేని వారికి ప్రజలను ప్రాతినిధ్యం వహించే హక్కు లేదు" అని స్పష్టం చేశారు.కేంద్ర మంత్రి *G. Kishan Reddy* మరియు బీజేపీ ఎంపీలు*Dharmapuri Arvind Bandi Sanjay Eetala Rajendar ఈ విషయంలో మౌనం పాటించడం తీవ్రంగా తప్పుపట్టారు. వారి నిశ్శబ్దాన్ని తెలంగాణ ప్రజల పట్ల ద్రోహంగా అభివర్ణించారు. "బీజేపీ హైకమాండ్‌కు విధేయత చూపుతున్నారే గాని, తెలంగాణ ప్రజల గౌరవాన్ని కాపాడడం లేదు" అని తీవ్రంగా విమర్శించారు.ప్రధాన మంత్రి *Narendra Modi* మరియు కేంద్ర హోంమంత్రి *Amit Shah* మౌనం కూడా తెలంగాణ ప్రజల పట్ల అవమానకరమని అన్నారు.ఈ అంశంపై క్షమాపణ వచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మమత సంతోష్ గుప్తా ,షా మొహమ్మద్ ఆరీఫ్,బీ.సతీష్‌గౌడ్ ,చంద్రమోహన్ యాదవ్ , ఎం.శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్థిక వ్యవస్థ..

## భారత్‌ను అధిగమించిన బ్రిటన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 భారత్.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు ఐఎంఎఫ్ తాజా అంచనాల్లో మాత్రం.. జీడీపీ ర్యాంకింగ్స్‌లో ఒక ర్యాంక్ కోల్పోయింది. భారత్‌ను బ్రిటన్ అధిగమించి ఐదో స్థానానికి చేరింది. భారత్ ప్రస్తుతం ఆరో స్థానంలో కొనసాగుతోంది. డాలర్ల పరంగా ఈ ర్యాంకుల్ని ప్రకటించింది. ఇటీవల డాలరుతో పోలిస్తే మన రూపాయి పతనం అవడం ఇందుకు ప్రధానంగా చెప్పొచ్చు. అంతర్జాతీయంగా ఎన్ని అనిశ్చితులు ఉన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం కొంత కాలంగా చెక్కుచెదరకుండా దూసుకెళ్తుందన్న సంగతి తెలిసిందే. పలు రిపోర్ట్స్, ప్రపంచ బ్యాంకులు కూడా ఇదే మాట చెబుతూ వచ్చాయి. కరోనా విధ్వంసం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, తాజాగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా యుద్ధం.. ఇలా ఏ పరిస్థితుల్లో అయినా భారత ఆర్థిక వ్యవస్థపై అంతా సానుకూలంగానే ఉన్నారు. కొంత కాలం కిందట బ్రిటన్‌ను దాటి భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా అవతరించగా.. తర్వాత రాబోయే కొన్నేళ్లలోనే జపాన్, జర్మనీని కూడా అధిగమిస్తుందన్న అంచనాలు కూడా వెలువడ్డాయి. అయితే ఇప్పుడు ఒక్కసారిగా భారత్ ముందుకెళ్లడం కాదు కదా.. వెనక్కి మళ్లింది.. గతేడాదికి గానూ అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తాజాగా అంచనా వేసిన దాని ప్రకారం.. జీడీపీ ర్యాంకుల్లో భారత్ ఒక స్థానం దిగజారి ఆరుకు పడిపోయింది. బ్రిటన్.. ఐదో స్థానానికి చేరుకుంది. డాలర్ల పరంగా ఈ లెక్కలు విడుదల చేసింది ఐఎంఎఫ్. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ కొంత కాలంగా భారీగా పతనం అవడమే ఇందుకు కారణం. డాలరుతో పోలిస్తే రూ. 95 మార్కు దాటి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిల్ని నమోదు చేసింది.

# చంద్రబాబు స్కెచ్...



విజయవాడ, ఏప్రిల్ 17, తెలుగుదేశం పార్టీకి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లోకేష్ నియమితులయ్యారు. నిన్ననే తెలుగుదేశం పార్టీ కమిటీలను సమూల ప్రక్షాళన చేసి ప్రకటించారు. సీనియర్లతోపాటు జూనియర్లకు ఎక్కువగా అవకాశాలు ఇచ్చారు. ప్రధానంగా లోకేష్ ఎంపిక వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతానికి పార్టీపై పూర్తి పట్టు సాధించారు లోకేష్. ఈ తరుణంలో తరచు లోకేష్ సీఎం అనే మాట బయటకు వస్తోంది. మరోవైపు చంద్రబాబు యాక్టివ్ గానే ఉన్నారు. మరోసారి ఆయన ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆరోగ్యంతో పాటు వయసు సహకరిస్తుంది. ఎందుకంటే ఆయన పూర్తి ఫిట్నెస్ కు ప్రాధాన్యమిస్తారు. మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఏపీని ఒక రూపంలోకి తేవాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. అయితే జాతీయ స్థాయిలో సమన్వయం ఇప్పుడు ఏపీ ప్రభుత్వానికి అవసరం. ఆ అవసరం దృష్ట్యా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లోకేష్ కు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.ప్రధానంగా మంత్రి లోకేష్ ఏపీ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. సీఎం చంద్రబాబు పాలన పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాతో పాటు గ్రామీణ అభివృద్ధి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ పరిస్థితుల్లో మంత్రి లోకేష్ విదేశీ పెట్టుబడులపై ఎక్కువగా ఫోకస్ చేశారు. అందులో సక్సెస్ అయ్యారు కూడా. పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో పాటు పెట్టుబడులను ఆకర్షించడంలో జాతీయస్థాయి సహకారం అవసరం. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. అందుకే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారు చంద్రబాబు. ఒక విధంగా ఇది లోకేష్ కు పట్టాభిషేకమే.ఏపీ సీఎం చంద్రబాబు ఎన్నో రకాల రాజకీయ కష్టాలు ఎదురయ్యాయి. ఆ సమయంలో ఆయనకు జాతీయస్థాయిలో పరిచయాలు ఎంతగానో దోహదపడ్డాయి. ఆ పరిచయాలతోనే రాజకీయ ఇబ్బందులను అధిగమించగలిగారు చంద్రబాబు. అయితే 2023 సెప్టెంబర్లో చంద్రబాబు అరెస్టు సమయంలో లోకేష్ జాతీయ స్థాయిలో తన తండ్రి అరెస్టుపై గట్టిగానే పోరాటం చేశారు. అప్పటినుంచి చంద్రబాబు సైతం లోకేష్ ను జాతీయస్థాయిలో ప్రమోట్ చేయాలని భావించారు. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర పెద్దలతో లోకేష్ కు సాన్నిహిత్యం పెంచేలా చేశారు. లోకేష్ కూడా తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. కేంద్ర పెద్దలు గుర్తించేలా తనను తాను మార్చుకున్నారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నా కేంద్ర పెద్దల నుంచి లోకేష్ కు పిలుపు వస్తోంది. ఎన్డిఏ పరంగా ఎన్నికల ప్రచారానికి ప్రత్యేక ఆహ్వానం వస్తోంది. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ వద్ద కూడా పరపతి పెంచుకున్నారు లోకేష్. యోగాంధ్రా వేడుకలను నిర్వహించి.. సమర్థవంతమైన నాయకత్వం లోకేష్ వద్ద ఉందని గుర్తించేలా చేశారు. ప్రధాని ప్రత్యేకంగా ఆహ్వానించి లోకేష్ తో చర్చలు జరిపారు అంటే ఆయన స్థాయి ఏ స్థాయిలో పెరిగిందో అర్థం అవుతోంది. ప్రస్తుతానికి రాష్ట్ర పాలనలో సీఎం చంద్రబాబుకు డోకా లేదు. పవన్ సాయం ఎలానూ ఉంది. అందుకే జాతీయస్థాయిలో లోకేష్ ను మరింత ప్రమోట్ చేయాలన్న ఉద్దేశంతోనే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చినట్లు స్పష్టమవుతోంది.

# గుడిసెలోకి దూసుకెళ్లిన కారు ... తప్పిన పెను ప్రమాదం

చిలకలూరిపేట పొలిరెడ్డిపాలెం వద్ద గురువారం రాత్రి ఒక గుడిసెలోకి కారు దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక కారు అతివేగంతో అదుపుతప్పి గుడిసెలోకి దూసుకెళ్లింది.సమయానికి అందులో మనుషులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కారులో ఉన్న మనుషులు కారు ని అక్కడ వదిలిపెట్టి పరారయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏయూ లో ఉద్రిక్తత పోలీసుల మొహరింపు

విశాఖపట్నం వందేళ్ల ఉత్సవాల వేళ ఆంధ్రా యూనివర్సిటీలో వివాదం చెలరేగింది. రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ నేతలు జెండా కట్టారు. సదరు చెండాను ఏయూ అధికారులు తొలగించారు. క్యాంపస్ బయట జెండా తొలగించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండించింది. రిజిస్ట్రార్ కార్యాలయం ముందు విద్యార్థి సంఘాల జెండా పాతడం తొలిసారి. జెండాను తొలగించిన నేపథ్యంలో వీసీని కలిసేందుకు విద్యార్థి సంఘాల నాయకులు వచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు క్యాంపస్ లో భారీగా మొహరించారు.

## జనగణన శిక్షణ ఏర్పాట్ల పరిశీలన

రాయికల్: ఏప్రిల్ 17 ఈ నెల 18 వ తేదీ నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనగణనలో భాగంగా ఎన్యూమరేటర్లకు మరియు సూపర్ వైజర్లకు మొదటి విడతలో భాగంగా మే 11వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టే ఇండ్ల గణనపై నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను తహసీల్దార్ నాగార్జున పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయికల్ మండలానికి సంబంధించి 81 మంది ఎన్యూమరేటర్లు,13 సూపర్ వైజర్లకు మూడు దశలుగా (18-29 ఏప్రిల్) అందించే శిక్షణలో జనగణనకు చెందిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని,శిక్షణను విజయవంతం చేయాలని,ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని ప్రతి ఇంటి వివరాలను నమోదు చేయించాలని కోరారు.

# కీలకం కానున్న 70 నియోజకవర్గాలు...

కోల్ కత్తా, ఏప్రిల్ 17, ఈసారి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన మమత.. ఈసారి కూడా తమదే అధికారం అని స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. అలాగని తాము ఈసారి అధికారంలోకి వస్తామని బిజెపి నాయకులు కూడా చెప్పుకోలేని దుస్థితి. ఈసారి ఎన్నడు లేని విధంగా బెంగాల్ ప్రజలు చాలా నిశ్శబ్దంగా ఉన్నారు.. అనేక సర్వే సంస్థలు రకరకాల వివరాలు వెల్లడిస్తున్నప్పటికీ.. బెంగాల్ ప్రజల నాడి అంత ఈజీగా దొరకడం లేదుఎన్నికల సంఘం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ ద్వారా 91 లక్షల ఓట్లను తొలగించారు. దీంతో బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికల పోరు అత్యంత ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి కొన్నిచోట్ల 2021 ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచిన మెజార్టీ కంటే ఎస్ఐఆర్ ద్వారా పోయిన నకిలీ ఓట్లే ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలో 11 జిల్లాలోని 70 అసెంబ్లీ స్థానాలు పశ్చిమ బెంగాల్ రాజకీయాలలో అత్యంత కీలకపాత్ర పోషించే అవకాశం కనిపిస్తోంది. ఇందులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేసి ఓడిపోయిన నందిగ్రామ్, ఉప ఎన్నికల్లో గెలిచిన భవానిపూర్ నియోజకవర్గాలు ఉన్నాయి.ఇటీవల కాలంలో బెంగాల్ రాష్ట్రంలో వరస సంఘటనలు జరిగాయి. అవి మమత బెనర్జీ ప్రభుత్వాన్ని తీవ్రమైన ఇరకాటంలో పడేశాయి. స్పందన బెనర్జీ బయటికి రాలేక తప్పలేదు. కాకపోతే ఆమె డిఫెన్స్ చేస్తున్న విధానం ఓటర్లకు అంత ఈజీగా ఎక్కడం లేదు.. మెడికో విద్యార్థిని పై దారుణం.. అధికార తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తల ఘోరాలు.. పెరిగిపోయిన అవినీతి.. కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులను ఇబ్బంది పెట్టడం వంటి పరిణామాలు మమత బెనర్జీకి వ్యతిరేకంగా మారిపోయాయి.. అయితే వాటిపై క్లారిటీ ఇవ్వడంలో మమత పూర్తిగా విఫలమవుతున్నారు. అందువల్లే ఎన్నికల ప్రచారంలో ఆమె మునుపటి జోరు చూపించలేకపోతున్నారు.ఇక బిజెపి కూడా ప్రచార శైలిలో కాస్త దూకుడు చూపిస్తున్నప్పటికీ.. ప్రజలను మెప్పించే స్థాయిలో అది సాగలేకపోతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నప్పటికీ.. బిజెపికి ఏకపక్షంగా సీట్లు వచ్చే పరిస్థితి లేదని అనేక రకాలైన విశ్లేషణలు వెల్లడిస్తున్నాయి. అటు అధికార తృణమూల్ కాంగ్రెస్.. ఇటు ప్రతిపక్ష బిజెపి హోరా హోరిగా పోరాడుతున్నాయి. ఈ రెండు పార్టీలు ఎన్నికల ప్రచారంలో నువ్వా నేనా అన్నట్టుగా సాగుతున్నప్పటికీ 11 జిల్లాలోని 70 స్థానాలే బెంగాల్ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని విశ్లేషణలను వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ 70 నియోజకవర్గాలలో అటు బిజెపి.. ఇటు తృణమూల్ కాంగ్రెస్ చావో రేవో అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ బిజెపి గనుక అధికారంలోకి వస్తే మమతా బెనర్జీ అక్రమాలపై దర్యాప్తు చేపడతామని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బెంగాల్ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాదని.. బిజెపి మత రాజకీయాలకు బెంగాల్ ప్రజలు ఆకర్షితులు కాలేరని తృణమూల్ కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మొన్నటిదాకా చేపల పంచాయతీ.. ఇప్పుడేమో 70 నియోజకవర్గాల వ్యవహారం.. మొత్తానికి పశ్చిమ బెంగాల్ ఎన్నికలు నిత్యం అటు జాతీయ మీడియాలో.. ఇటు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తూనే ఉన్నాయి.

## కనిపించకుండానే నిర్మానుష్యం

హైదరాబాద్, ఏప్రిల్ 17, భానుడి ప్రతాపంతో పగటి వేళ వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే పగటి వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం నెలకొని ఉంది. గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవ్వడమే కాకుండా సెగగాలుల తీవ్రతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి ఎండల తీవ్రత మొదలవుతుంది. సాయంత్రం ఐదు గంటల వరకూ ఎండల తీవ్రత తగ్గడం లేదు.ఆంధ్రప్రదేశ్ లో ఎండల తీవ్రతతో పాటు వడగాల్పులు కూడా వీస్తుండటంతో బయటకు రావాలంటేనే భయమేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు అన్ని చోట్ల నలభై రెండు నుంచి నలభై నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పల్నాడు, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అమరావతి వాతావరణ శాఖ వెల్లడించింది. దాదాపు రాష్ట్రంలోని సగం మండలాల్లో వడగాలులు వీస్తున్నాయని, ఉత్తర కోస్తా ప్రాంతంలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారుతెలంగాణలో నేడు, రేపు ఎండలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రోజు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరికొన్ని జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. 262 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందన్నారు. తెలంగాణలో క్రమంగా ఎండలు పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఎండల ధాటికి ఇళ్లకే ప్రజలు పరిమితం అవుతున్నారు. ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 42.6 డిగ్రీలు, మిగిలిన అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో ఎండలు, వడగాలులు మరింత ప్రభావం చూపనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు కోస్తా, రాయలసీమలో 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. 46 మండలాల్లో తీవ్ర వడగాలులు, 73 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఎండ తీవ్రత, ఉక్కపోతపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు సూచిస్తున్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ.. రూ.10 లక్షల బిల్లు పాస్ చేసేందుకు రూ.30 వేల డిమాండ్:




విద్యుత్ లైన్ల మరమ్మతులకు సంబంధించిన బిల్లును మంజూరు చేసేందుకు లంచం ఆశించిన నల్గొండ జిల్లా దేవరకొండ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ) సిరికొండ సైదులు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. కంబాలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అక్టోబర్ 2025లో వీచిన గాలివానకు దెబ్బతిన్న 33/11 కేవీ విద్యుత్ లైన్లను ఓ వ్యక్తి పునరుద్ధరించాడు. ఇందుకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లును ప్రాసెస్ చేసి పై అధికారులకు పంపేందుకు సదరు ఏడీఈ రూ.30 వేలు డిమాండ్ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, ఏప్రిల్ 16న తన కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా సైదులును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అతని వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జనాభా లెక్కలు ఇలా?

విజయవాడ, ఏప్రిల్ 17, జనగణన ప్రారంభమయింది. ప్రస్తుతం ఈరోజు నుంచి స్వీయ నమోదు కార్యక్రమం ప్రారంభమయింది. ఏప్రిల్ నెల 16 నుండి 30 ప్రజలు ఎవరికి వారు.. స్వంతగా వివరాలు నమోదు చేసుకోవచ్చు. మే 1 నుండి జనాభా లెక్కల అధికారి మీ ఇంటికి వచ్చి పలు ప్రశ్నలు వేస్తారు. వీటికి మీరు సరైన సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

జనగణన -2027 లో భాగంగా ఫేజ్-1 ఇళ్ల జాబితా సేకరణ లో అడిగే ప్రశ్నలు ఇలా ఉన్నాయి.

1. ఇంటి నంబరు
2. జనగణన జాబితాలో కేటాయించిన సంబరు
3. ఇంటిలో ఫ్లోర్ కు వాడిన మెటీరియల్
4. ఇంటి గోడల నిర్మాణంలో ప్రధానంగా వాడిన మెటీరియల్
5. ఇంటి పైకప్పులో వాడిన మెటీరియల్
6. ఇంటిని ఎలా వాడుతున్నారు? (రెసిడెన్షియల్, పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా, ఖాళీగా ఉందా)
7. ఇల్లు ఆవాసయోగ్యంగా ఉందా? శిథిలావస్థలో ఉందా?
8. కుటుంబ సభ్యుల సంఖ్య ఎంత?
9. ప్రస్తుతం ఇంట్లో ఉంటున్న వారెంతమంది ?
10. ఇంటి పెద్ద పేరు?
11. ఇంటి పెద్ద మహిళ? పురుషుడా?
12. ఇంటి పెద్ద ఎస్సీ, ఎస్టీ లేదా ఇతర సామాజిక వర్గానికి చెందినవారా ?
13. ఉంటున్న ఇల్లు సొంతమా? అద్దె ఇల్లా?
14. ఇంట్లో ఎన్ని గదులు వాడుకుంటున్నారు?
15. ఇంట్లో పెళ్లయిన జంటలు ఎన్ని ఉన్నాయి?
16. తాగునీటి కోసం ప్రధానంగా దేనిపై ఆధారపడుతున్నారు?
17. తాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయాః
18. ఇంట్లో విద్యుత్ అవసరాలకు ఏ వనరులు ఉపయోగిస్తున్నారు. విద్యుత్, సోలార్ విద్యుత్, ఇతర మార్గాలు?
19. మరుగుదొడ్లు ఇంట్లోనే ఉన్నాయా?
20. ఏ రకమైన మరుగుదొడ్లు ఉన్నాయి?
21. ఇంటికి డ్రైనేజీ వ్యవస్థ ఉందా?
22. బాత్రూమ్ కు పైకప్పు ఉందా? డ్రైనేజీ ఉందా?
23. కిచెన్ ఉందా? ఎల్పీజీ/పీఎనీ వాడుతున్నారా?
24. వంటకోసం ప్రధానంగా వాడే ఇంధనం?
25. రేడియో/ట్రాన్సిస్టర్ ఉందా?
26. టీవీ ఉందా?
27. ఇంట్లో ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా?
28. ల్యాప్టాప్/కంప్యూటర్లు ఉన్నాయా ?
29. టెలిఫోన్/మొబైల్ ఫోన్లు/స్మార్ట్ ఫోన్లు ఎన్ని ఉన్నాయి?
30. ద్విచక్ర వాహనాలు ఏవేవి ఉన్నాయి?
31. కారు/జీవు/వ్యాన్ ఉన్నాయా? ఎన్ని ఉన్నాయి?

32 ఇంట్లో ప్రధానంగా తినే ధాన్యాలు ఏవి?


# రష్యా, ఫ్రాన్స్ యుద్ధ విమానాల డీల్.. భారత్ వ్యూహాత్మక...

ముంబై, ఏప్రిల్ 17, (న్యూస్ పల్స్) ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక శక్తి, ఆయుధ శక్తి ప్రపంచానికి తెలిసింది. అనేక దేశాలు మన బ్రహ్మోస్ కోసం ఆసక్తి చూపుతున్నాయి. ఇక భారత్ కూడా విదేశీ ఆయుధాలపై ఆధారపడడం తగ్గించి దేశీయంగా తయారీ పెంచుతోంది. ఈ క్రమంలో రక్షణ బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచింది. అయినా కొన్ని ఆయుధాలను విదేశాల నుంచి కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో అమెరికా తమ ఎఫ్?16, ఎఫ్?32 కొనాలని ఒత్తిడి చేస్తోంది. కానీ అవి ఇటీవల విఫలమయ్యాయి. ట్రంప్ ప్రభుత్వం ఈ విమానాలను అమ్మడానికి సిద్ధంగా ఉన్నా, డేటా షేరింగ్, సాంకేతిక బదిలీ విషయంలో అమెరికా నిబంధనలు భారత్‌కు ఆమోదయోగ్యంగా లేవు. ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ లాగా ఎఫ్?35లను కొనలేమని భారత వాయుసేన చీఫ్ స్పష్టం చేశారు.సుఖోయ్?52 యుద్ధ విమానాలను ఇండియాకు ఇద్దామని రష్యా ప్రతిపాదిస్తోంది. అదే సమయంలో 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు ఫ్రాన్స్ సిద్ధంగా ఉంది. కానీ భారత్ మాత్రం ఒకే కఠిన షరతు పెట్టింది. పూర్తి డేటా, సాంకేతిక పరిజ్ఞానం,సోర్స్‌కోడ్‌బదిలీ చేయాలని కోరుతోంది. ప్రస్తుతం 18 రఫేల్ విమానాల ఫ్లై?అవే కండిషన్‌లో వెంటనే సరఫరా చేయనుంది. 96 విమానాలు భారత్‌లోనే తయారీ (మేక్ ఇన్ ఇండియా) చేయనుంది. ఇందులో స్వదేశీ కంటెంట్ కనీసం 50?60 శాతం ఇండియన్ హార్డ్‌వేర్, కాంపోనెంట్స్ ఉపయోగించాలి. మొత్తం విలువ సుమారు రూ. రూ.3.25 లక్షల కోట్లు. ఈ డీల్ వచ్చే నెలలో ఫైనల్ అయ్యే అవకాశం ఉంది.భారత్ ఇప్పుడు కేవలం విమానాలు కొనడమే కాకుండా వాటి తయారీలో దేశీయ పరిశ్రమలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. హార్డ్‌వేర్ ఇండియన్ కంటెంట్ డెవలప్‌మెంట్ (ఐసీడీ) కింద 3.5 లక్షల కోట్ల విలువైన ఈ మెగా డీల్ దేశీయ రక్షణ తయారీ రంగానికి ఊతమివ్వనుంది. కొత్త డిఫెన్స్ అక్విజిషన్ ప్రొసీజర్ (డీఏపీ?2026) ప్రకారం, భారత్ ఇకపై కేవలం 'మేడ్ ఇన్ ఇండియా' కాకుండా, 'ఓన్డ్ బై ఇండియా' విధానానికి ప్రాధాన్యత ఇస్తోంది. అంటే డిజైన్, ఐపీ (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ), సోర్స్ కోడ్ పూర్తిగా భారత్ చేతిలో ఉండాలి.భారత్ ఇకపై కేవలం ఆయుధాలు కొనే దేశంగా కాకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకునే శక్తిగా ఎదుగుతోంది. డేటా, ఐపీ, సోర్స్ కోడ్ బదిలీ లేనిదే ఎటువంటి డీల్‌కు సిద్ధపడని కఠిన వైఖరి అమెరికా, రష్యా వంటి దేశాలకు సందేశం ఇస్తోంది. రూ.3.5 లక్షల కోట్ల రఫేల్ డీల్ ఫైనల్ అయితే అది భారత రక్షణ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుంది.

## కాళహస్తిలో రాహు, కేతు పూజలు ధరలు డబుల్ చేసిన పాలకమండలి

తిరుపతి ఏప్రిల్ 17, తిరుపతి జిల్లాలోని స్వర్ణముఖి నదీతీరంలో ఉన్న ప్రముఖ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పలు మార్పులు చేసిన ఆలయ పాలక మండలి వెల్లడించింది. ప్రధానంగా రాహు కేతు పూజలకు సంబంధించిన కీలక సంస్కరణలు చేసినట్లు తెలిపింది. సామాన్యులకు అందుబాటులోకి రాహు కేతు పూజలను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొంది. అదే సమయంలో పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా భారీగా పెరిగిన వెండి ధరలకు అనుగుణంగా రూ.5 వేల రాహు కేతు పూజ టికెట్ ధరను పెంచుతున్నట్లు వివరించింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.. ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్.. ఈవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఆలయంలోని పరిపాలన భవనంలో పాలక మండలి సమావేశమై కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా 14 అంశాలను చర్చించి.. వాటికి ఆమోదం కల్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతీ సామాన్య భక్తుడికి రాహు కేతు పూజలను మరింత చేరువ చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారికి కేవలం రూ.100కే సామూహిక రాహు కేతు పూజలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అయితే వారంలో బుధవారం మాత్రమే స్థానికులకు ప్రత్యేకంగా ఈ అవకాశం కల్పించనున్నట్లు పాలక మండలి తెలిపింది.ఇక వెండి ధరలు పెరుగుతూ ఉన్న నేపథ్యంలో రూ.500ల రాహు కేతు పూజలను రద్దు చేస్తూ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో రూ.5 వేల రాహు కేతు పూజలను మరో వెయ్యి రూపాయలు పెంచి.. రూ.6 వేలు చేసినట్లు ప్రకటించింది. అదే సమయంలో దీంతో రాహు కేతు పూజల ప్రారంభ టికెట్ ధర రూ.750గా ఉంది. ఆ తర్వాత రూ.1500, రూ.2500, రూ.6 వేలుగా టికెట్ ధరలను నిర్ణయించారు.ఈ క్రమంలోనే శ్రీకాళహస్తీశ్వరాలయంలోని రూ.500ల అంతరాలయం దర్శనం టికెట్ తీసుకునే భక్తులకు ఒక లడ్డు, ఒక వడను ఉచితంగా అందించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు.. భరద్వాజ తీర్థం అభివృద్ధితోపాటు.. క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా విశ్రాంత గదులను ఏర్పాటు చేయడం సహా మొత్తం 14 అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ పనులన్నింటినీ వీలైనంత త్వరగా అమలు చేసేందుకు శ్రీకాళహస్తి ఆలయ వర్గాలు చర్యలు చేపట్టాయి.ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత పవిత్రమైన శైవక్షేత్రాల్లో ఒకటిగా ఉన్న శ్రీకాళహస్తిలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని కాళా ఋషి నిర్మించాడని స్థల పురాణం వెల్లడిస్తోంది. ఈ ఆలయంలో సహజంగా ఏర్పడిన స్ఫటిక లింగం మరో ప్రత్యేకతగా నిలిచింది. దక్షిణ భారతదేశంలోని అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా శ్రీకాళహస్తి నిలుస్తోంది. రాహు-కేతు సర్పదోష నివారణకు ఈ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేస్తారు

# హైడ్రా ...డ్రామా...




హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక సంస్థ హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. గత కొద్ది రోజులుగా నగరవ్యాప్తంగా అక్రమ నిర్మాణాల తొలగింపులో దూకుడు ప్రదర్శిస్తున్న హైడ్రాకు ఇది బిగ్ షాక్ అని వైరల్ అవుతోంది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు కూల్చివేతలు నిలిపివేయాలనే హైకోర్టు స్పష్టం చేసినట్టు ప్రచారం సాగుతోంది. హైడ్రా పేరుతో జరుగుతున్న ప్రచారాన్ని హైడ్రా ఖండించింది. ఇదంతా తప్పుడు ప్రచారమని కొట్టిపారేసింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ పేరుతో సర్క్యులేట్ అవుతున్న ఆ నోటీసులు పూర్తిగా నకిలీవని స్పష్టం చేసింది. ఈ ఫేక్ ప్రచారంపై హైడ్రా తీవ్రంగా స్పందించింది. ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాని మండిపడింది. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుకు అధికారికంగా ఫిర్యాదు కూడా చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని, న్యాయస్థానాల గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కోరింది. హైడ్రా కార్యకలాపాలను పరిశీలించిన హైకోర్టు, ఈ సంస్థకు ఇప్పటి వరకు ఒక నిర్దిష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లేకపోవడాన్ని తప్పుపట్టిందని సర్క్యులేట్ అవుతున్న డాక్యుమెంట్‌లో ఉంది. ఏడాది కాలం గడుస్తున్నా, నిబంధనలు రూపొందించకపోవడంపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిందని నోటీసుల్లో పేర్కొన్నట్టు ఉంది. నోటీసులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా కూల్చివేతలు చేపట్టడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ కాదని కూడా కోర్టు అభిప్రాయపడినట్టు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా అమీన్‌పూర్ పరి?లో జరిగిన కూల్చివేతలకు సంబంధించిన వీడియోను పరిశీలించిన తర్వాత న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసిందని కూడా అందులో ఉంది. అయితే ఇవన్నీ కూడా హైడ్రాను దెబ్బతీసేందుకు ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అధికారులు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సహజ వనరులను కాపాడటానికి హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు తీరుపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చివేసేటప్పుడు కనీస గడువు ఇవ్వడం లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పుడు కొందరి నుంచి వస్తున్న విమర్శలనే కోర్టు ఆదేశాలు అంటూ ప్రచారం చేస్తున్నారు. దీనిపై హైడ్రా ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి దర్యాప్తు స్టార్ట్ చేశారు.

ఫాతిమా సంస్థల్లో చేరడంపై హైడ్రా కండిషన్స్

హైదరాబాద్ పాతబస్తీ బండ్లగూడలోని బారిస్టర్ ఫాతిమా ఒవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌లో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలంగాణ హైకోర్టు కీలక సూచన చేసింది. ఈ విద్యా సంస్థ నిర్మాణాల విషయమై పిటిషన్లు కోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో విద్యార్థులు, వారి పేరెంట్స్ తమ సొంత రిస్క్‌పైనే అడ్మిషన్లు తీసుకోవాలని స్పష్టం చేసింది. విద్యాసంస్థకు వ్యతిరేకంగా తీర్పు వస్తే అప్పుడు ఎలాంటి హక్కులు కోరలేరని స్పష్టం చేసింది. కాబట్టి ఇప్పటికే అక్కడ చదువుతున్న విద్యార్థుల భవితవ్యం కూడా తుది తీర్పుకు లోబడే ఉంటుందని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సల్కం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఈ విద్యా సంస్థను అక్రమంగా నిర్మించారని దీనిపై హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని అడ్వకేట్ విజయ్ గోపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగరంలో 26 చెరువులుండగా.. కేవలం సల్కం చెరువుకు మాత్రమే ఎఫ్‌టీఎల్ ఖరారు చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ స్థాపించిన 'సలార్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ఈ సంస్థ నడుస్తోందని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న శాటిలైట్ చిత్రాలను పరిశీలిస్తే.. ఈ సంస్థ చెరువు మధ్యలో, బఫర్ జోన్‌లో నిర్మించినట్లు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని మేనేజ్‌మెంట్ తమ నోటీసు బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. దాంతో పాటు సల్కం చెరువు పరిధిలో ఇకపై ఎలాంటి అదనపు నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 1 నుండి ప్రారంభం కానున్న కొత్త విద్యా సంవత్సరంపై కోర్టు ఇచ్చే తదుపరి ఉత్తర్వులు ప్రభావం చూపుతాయని న్యాయమూర్తి పేర్కొన్నారు. అనంతరం తదుపరి విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేశారు.కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. ఒవైసీ ఫాతిమా కాలేజీ సల్కం చెరువులో నిర్మించినట్లు ఆధారాలు ఉన్నా.. దానిపై చర్యలు తీసుకోలేదు. ఇదే విషయమై సోషల్ మీడియా తదితర మాధ్యమల్లో హైడ్రాని పలువురు ప్రశ్నించారు. దీంతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గతంలోనే క్లారిటీ ఇచ్చారు. సల్కం చెరువు ఎఫ్టీఎల్‌లో నిర్మించిన ఫాతిమా కాలేజ్ తొలగిస్తామని గత సెప్టెంబర్‌లో ప్రకటించామని చెప్పారు. అయితే పేద ముస్లిం మహిళల కోసం కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థ ఇక్కడ నడుస్తోందని అన్నారు. ఈ కాలేజీలో ఎలాంటి ఫీజులు వసూలు చేయరని.. 10 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. పేదల కోసం పనిచేస్తున్న కాలేజీ అయినందునే సామాజిక కోణంలో ఆలోచించి చర్యలు తీసుకోలేకపోతున్నామని చెప్పారు.

# నేషనల్ బ్రాండ్ గా రేవంత్



హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణ రాజకీయ యవనికపై ఉవ్వెత్తున ఎగసిన కెరటం రేవంత్ రెడ్డి. ఇప్పుడు ఆ కెరటం కేవలం గండిపేట పరిధిలోనే ఆగకుండా, యమునా తీరం వరకు తన ప్రభావాన్ని చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే, కాంగ్రెస్ పార్టీలో ఆయన ఒక 'నేషనల్ బ్రాండ్'గా అవతరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర నాయకుడు కాదు.. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయ దిశను నిర్దేశించే వ్యూహకర్తగా అవతరిస్తున్నారు. ఆయన అడుగులు, ఆయన వ్యాఖ్యలు, ఆయన ప్రతిపాదనలు ఇవన్నీ ఇప్పుడు నేరుగా జాతీయ రాజకీయ చర్చను ప్రభావితం చేస్తున్నాయి. గత రెండేళ్లలో ఆయన ప్రదర్శించిన దూకుడు, వాక్చాతుర్యం, ఆలోచనలో స్పష్టత, నాయకత్వ శైలి, రాజకీయ టైమింగ్ అన్నీ కలిసి అయ్యి ఆయనను కాంగ్రెస్‌లో మాస్టర్ మైండ్‌గా నిలబెట్టాయి.కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా ఢిల్లీ నుంచి ఆదేశాలు రాష్ట్రాలకు అందుతాయి. కానీ, ఇప్పుడు సీన్ మారింది. హైదరాబాద్ నుంచి వెళు_న్న ఒక ఆలోచన, ఒక నినాదం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం చేస్తోంది. ఆ మార్పుకు కేరాఫ్ అడ్రస్ అనుముల రేవంత్ రెడ్డి. కేవలం తెలంగాణ ముఖ్యమంత్రిగానే కాకుండా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఒక శక్తివంతమైన వ్యూహకర్తగా, అజెండా సెట్టర్‌గా ఆయన ఎదుగుతున్న తీరు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.రాజకీయాల్లో ప్రత్యర్థి వేసే ఎత్తులకు సమాధానం చెప్పడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థి తన అజెండాపై మాట్లాడేలా చేయడం మరో ఎత్తు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సరిగ్గా ఇదే చేశారు. భారతీయ జనతా పార్టీ 400 సీట్ల నినాదం వెనుక రాజ్యాంగ మార్పు కుట్ర ఉందనే అంశాన్ని ఆయన బలంగా తెరపైకి తెచ్చారు. ఈ ఒక్క పాయింట్ దేశవ్యాప్త చర్చకు దారితీసింది, సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దీనిపై వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిస్పందన రాజకీయాల నుంచి ప్రతిఘటన రాజకీయాలకు కాంగ్రెస్‌ను మళ్లించడంలో రేవంత్ రెడ్డి విజయం సాధించారు.విపక్షాల ఐక్యతలో రేవంత్ రెడ్డి పాత్ర కేవలం మాటలకే పరిమితం కాలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించి, విభిన్న భావజాలం ఉన్న విపక్ష నేతలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ ఆయన డిప్లొమాటిక్ స్కిల్స్‌కు నిదర్శనం. ఇది ఆయనకు జాతీయ స్థాయి నేతలతో ఉన్న సత్సంబంధాలను, సమన్వయ కర్తగా ఆయనకున్న సామర్థ్యాన్ని చాటిచెప్పింది.తాజాగా నియోజకవర్గాల పునర్విభజన అంశం ఉత్తరాది-దక్షిణాది రాష్ట్రాల మధ్య పెద్ద అగాధాన్ని సృష్టించే ప్రమాదం ఉంది. ఇలాంటి సున్నితమైన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్' పార్టీ హైకమాండ్‌ను అమితంగా ఆకట్టుకుంది. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సీట్ల కేటాయింపు ఎలా ఉండాలనే దానిపై ఆయన ఇచ్చిన క్లారిటీ, ఆయనలోని థింక్ ట్యాంక్‌ను బయటపెట్టింది.రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేల తర్వాత కాంగ్రెస్ శ్రేణుల్లో అత్యంత క్రేజ్ ఉన్న నాయకుడిగా రేవంత్ రెడ్డి దూసుకుపోతున్నారు. కేరళ నుంచి మహారాష్ట్ర వరకు ఆయన సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే, ఆయన ఇప్పుడు కేవలం ఒక ప్రాంతీయ నేత కాదు. స్థానిక సమస్యలను జాతీయ అంశాలతో ముడిపెట్టి, సామాన్యుడికి అర్థమయ్యేలా చెప్పే ఆయన వాక్చాతుర్యం పార్టీకి పెద్ద ఆస్తిగా మారింది.రాజ్యాంగ పరిరక్షణ, ఫెడరలిజం, సామాజిక న్యాయం అనే మూడు స్తంభాల మీద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ నేరేటివ్‌ను నిర్మిస్తున్నారు. గ్రౌండ్ లెవల్ రాజకీయాల్లో ఎంత దూకుడుగా ఉంటారో, హైకమాండ్ గదుల్లో వ్యూహాల రచనలో అంతే నిశ్శబ్దంగా తన పని పూర్తి చేస్తారు. మునుపెన్నడూ లేని విధంగా ఒక దక్షిణాది ముఖ్యమంత్రి, ఏఐసీసీ విధాన నిర్ణయాల్లో ఇంతటి కీలక పాత్ర పోషించడం గమనార్హం. ఒకప్పుడు ఢిల్లీ కనుసన్నల్లో నడిచే నాయకులు ఉండేవారు. కానీ రేవంత్ రెడ్డి ఇప్పుడు ఢిల్లీకి దిశానిర్దేశం చేసే స్థాయికి ఎదిగారు. రేవంత్ రెడ్డి అనే బ్రాండ్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక నమ్మకం, ప్రత్యర్థులకు ఒక సవాల్!

# తెలంగాణ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

## 32 డిమాండ్ల కోసం 22 నుంచి సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో మరోసారి సమ్మె సైరన్ మోగుతుంది. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ ఏప్రిల్ 22 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చింది. గత కొన్ని వారాలుగా ప్రభుత్వంతో, యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలించకపోవడంతో, కార్మికులు, ఈ నిర్ణయం తీసుకున్నారు. వేసవి సెలవు ప్రారంభంకానున్నాయి. ఈ తరుణంలో సెమ్మె ప్రకటన సామాన్య ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తోంది. టీజీఎస్ ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వ విభాగంగా విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల ఉద్యోగులకు ఆర్థిక స్థిరత్వం, ఉద్యోగ భద్రత లభిస్తుందని యూనియన్లు చెబుతున్నాయి. 2021 ,2025 వేతన సవరణలను తగిన ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలని మరో డిమాండ్ ఉంది. కార్మికులు 30 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన వేతన సవరణ కోరుతున్నారు. రాష్ట్రప్రభుత్వం అమల చేస్తున్న మహాలక్ష్మి వల్ల సంస్థకు వస్తున్న ఆదాయ లోటును భర్తీ చేసేందుకు ప్రతి నెల 350 కోట్లను ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టాలనే నిర్ణయాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దీని వల్ల సంస్థ ఉనికి దెబ్బతింటుందని, ప్రభుత్వమే నేరుగా ఈ బస్‌లను నిర్వహించాలని వారు కోరుతున్నారు. ఆర్టీసీలో గుర్తింపు పొందిన కార్మిక సంఘాల కోసం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని జేఏసీ డిమాండ్ చేస్తోంది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ అంశంపై స్పందించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేయాలనే ప్రతిపాదన ఒక కమిటీ పరిశీలనలో ఉందన్నారు. కార్మికుల సమ్మెకు వెళ్లవద్దని సూచించారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు 2.1శాతం కరవు భత్యం పెంచినట్టు గుర్తు చేశారు. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న 10 డీఏలను విడతల వారీగా విడుదల చేశామన్నారు. 2017 పీఆర్‌సీని కూడా 21 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేశామని వివరించారు. ఆర్టీసీ చరిత్రలో 2019 అక్టోబర్‌లో జరిగిన 52 రోజుల సుదీర్ఘ సమ్మెను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. అప్పటి ప్రభుత్వం సమ్మెను చట్టవిరుద్ధంగా ప్రకటించింది. విధులకు హాజుకాని వారిని డిస్మిస్ చేస్తామని హెచ్చరించింది. ఆనాడు సుమారు 50 మందికిపైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. సమ్మె జరిగితే రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడతారు. అప్పట్లో అదే జరిగిందని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంది. ఇప్పుడు కూడా నిత్యం బస్‌లపై ఆధారపడే ఉద్యోగులు, ఇతర వర్గాల ప్రజలకు సవాళ్లు తప్పవు. అందుకే ఉద్యోగులు సమ్మె వెళ్లకుండా నిరోధించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

# రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ ముందు ఉద్రిక్తత

హైదరాబాద్ రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ముందు పేరెంట్స్ ఆందోళన కు దిగారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేసారు. పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేసారు. ప్రిన్సిపల్ బయటకు రావాలంటూ రోడ్డుపై బైఠాయించారు. ఈ నేపథ్యంలో అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు.

# మేడిపల్లి లో బీఆర్ఎస్ నేతల అరెస్టు

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని, ఇతర బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసారు. మండలం నక్కర్త మేడిపల్లి గ్రామంలో ఈరోజు బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి సవాలు విసిరారు. ఈ రోజు సభ నిర్వహించకుండా అడ్డుకుని టెంట్లను, కుర్చీలను కాంగ్రెస్ నాయకులు, పోలీసులు తొలగించారు.

# కర్నూలు జిల్లాలో తాగునీటి కటకట

కర్నూలు ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాలలో మంచి నీటి కోసం జనాలు అవస్థలు పడుతునన్ఆరు. చుక్క నీటి కోసం రాత్రింబవళ్లు నీటి కొళాయి దగ్గరే పడిగాపులు కాస్తున్నారు. నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేసారు. త్రాగడానికి నీరు లేక 45 రోజులు అవుతున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవటం లేదంటూ ఆరోపించారు. దిక్కు దోచని స్థితిలో నీటి కోసం విలువిలలాడుతున్నారు.

# 22 శాతం మందికే లక్ష పైన ఆదాయం

## ప్రైవేటులో అగ్రవర్ణాల చదువులు..

## ప్రభుత్వ బడుల్లో ఎస్సీ ఎస్టీలు

హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణలో కులగణన రిపోర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.

రాష్ట్రంలోని 78 శాతం కుటుంబాలకు ఆదాయం ఏడాదికి రూ. లక్ష కంటే తక్కువగానే ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలు.. అగ్రవర్ణాల కంటే 3 రెట్లు వెనుకబడి ఉన్నాయని తేలింది. అదే సమయంలో మొత్తం 242 కులాలు ఉండగా.. అందులో 135 కులాలను అత్యంత వెనుకబడినవిగా గుర్తించారు.తెలంగాణలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నివేదికలో రాష్ట్రంలో కులాలకు సంబంధించిన సమగ్ర సమాచారం బయటికి వచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో మొత్తం 3.55 కోట్ల మంది ప్రజలు ఉన్నారని వెల్లడించింది.

అంతేకాకుండా కులాలకు సంబంధించి కూడా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అదే సమయంలో విద్య, ఆర్థిక రంగాల్లో చాలా కుటుంబాలు వెనుకబడి ఉన్నాయని ఈ రిపోర్టు తెలిపింది. తెలంగాణలోని మొత్తం 242 కులాల్లో 135 కులాలు అత్యంత వెనుకబడినవిగా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర జనాభాలోని 67 శాతం మంది ప్రజలు ఈ 135 కులాలకు చెందిన వారేనని వెల్లడైంది. ఇక రాష్ట్ర సగటు కంటే ఈ కులాలు ఎక్కువగా వెనుకబడి ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది.మరీ ముఖ్యంగా ఎస్టీల్లో 99 శాతం.. ఎస్సీల్లో 97 శాతం.. బీసీల్లో 71 శాతం మంది ప్రజలు.. తెలంగాణ రాష్ట్ర సగటు కంటే చాలా వెనుకబడి ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇక అగ్రవర్ణాలకు చెందిన 18 కులాలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని సీబీఐ ర్యాంకింగ్స్ చెబుతున్నాయి.

ఇక రాష్ట్రంలోని 78.2 శాతం కుటుంబాల సంవత్సర ఆదాయం రూ.లక్ష కంటే తక్కువగానే ఉన్నట్లు ఈ నివేదిక విస్తుపోయే నిజాలను బహిర్గతపరిచింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. అత్యధికంగా ఎస్టీల్లో 88.2 శాతం.. ఎస్సీల్లో 86.2 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గిపోతున్నాయని వెల్లడైంది.అదే సమయంలో రాష్ట్రంలోని అగ్రవర్ణాల కంటే ఎస్సీ, ఎస్టీలు మూడు రెట్లు ఎక్కువగా వెనుకబడి ఉన్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఇక బీసీలు కూడా అగ్రవర్ణాల కంటే 2.7 రెట్లు వెనుకబడి ఉన్నారని పేర్కొంది. ఇక అగ్రవర్ణాల్లో కూడా దాదాపు సగం మంది అంటే 43.8 శాతం కుటుంబాలు మాత్రమే లక్ష కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగి ఉన్నాయని తేలింది. ఏడాదికి రూ.5 లక్షల కంటే అధిక ఆదాయం ఉన్నవారిలో అగ్రస్థానంలో 13.2 శాతంతో అగ్రవర్ణాలు ఉండగా.. ఎస్సీ, ఎస్టీలు కేవలం 2.1 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. ఆదాయపు పన్ను కడుతున్న వారిలో 23.5 శాతం మంది అగ్రవర్ణాలకు చెందిన వారే కావడం గమనార్హం.సామాజిక వర్గాల మధ్య వ్యత్యాసాలు విద్యారంగంలో కూడా ఉన్నాయని ఈ నివేదిక తెలిపింది.

అగ్రవర్ణాలకు చెందిన వారిలో 34 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. అదే సమయంలో ఎస్సీల్లో 15 శాతం, ఎస్టీల్లో కేవలం 13 శాతం మంది మాత్రమే ప్రైవేటు బడుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. డిప్లొమా అంతకంటే ఎక్కువ ఉన్నత విద్య చదువుతున్న వారిలో 57 శాతంతో అగ్రవర్ణాలు ముందుండగా.. 31 శాతంతో ఎస్టీలు వెనుకబడి ఉన్నారని వెల్లడైంది. ఇక ఇంగ్లీష్ మీడియం చదువుల్లోనూ 66 శాతంతో అగ్రవర్ణాలు ముందంజలో ఉండగా.. ఎస్టీలు 36 శాతానికే పరిమితమయ్యారు.

# జగిత్యాలలో గురుశిష్యుల మధ్య పోరు

కరీంనగర్, ఏప్రిల్ 17, కాంగ్రెస్ సీనియర్ నేత.. నాలుగు దశాబ్దాలుగా ఆ పార్టీలో కొనసాగిన కురవృద్ధుడు.. శేష జీవితం ప్రశాంతంగా గడుపుతానని ప్రతీ ఎన్నికల్లో ఇవే నాకు చివరి ఎన్నికలు అంటూ ప్రకటిస్తూ.. ఓటమి చవి చూస్తున్న జీవన్‌రెడ్డి.. ఇటీవలే హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్ నుంచి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరడం జీవన్‌రెడ్డి జీర్ణించుకోలేదు. పార్టీ మార్పిడి నిర్ణయం జగిత్యాల జిల్లా రాజకీయాల్లో భూకంపాన్ని సృష్టించింది. 1990 నుంచి జిల్లాలో ఆయన ప్రభావం ఎమ్మెల్యే టికెట్ల నుంచి మంత్రి పదవుల వరకు విస్తరించింది. ఈ చర్యతో స్నేహితులు విడిపోతూ, ప్రత్యర్థులు బలపడుతున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఎన్నికల్లో విజయవంతమైన అనేక మంది ఇప్పుడు కొత్త మార్గాలు వెతుకుతున్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు తాజా రాజకీయ పరిణామాలు సంక్లిష్టంగా మారాయి. జీవన్ రెడ్డిని గురువుగా గౌరవించి, 2018 ఎన్నికల్లో ఆయన సపోర్ట్‌తో విజయం సాధించిన లక్ష్మణ్‌కుమార్ ఇప్పుడు పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు గురువుపై విమర్శలు చేయాల్సి వచ్చింది. గురువు మార్గదర్శనాన్ని వదులుకుని పార్టీకి లాయల్టీ చూపితే, స్థానిక ప్రజల సపోర్ట్‌లో లోటు పడవచ్చు. లేకపోతే, పార్టీలో స్థానం కోల్పోయే ప్రమాదం. ఈ సంక్లిష్ట పరిస్థితి అడ్లూరి రాజకీయ కెరీర్‌ను మలుపు తిప్పుతోంది.జీవన్‌రెడ్డి చర్య జగిత్యాలలో అధికార పద్ధతులను కుదిపిస్తోంది. బీఆర్ఎస్ ఈ విభేదాలను ఉపయోగించుకుని, స్థానిక అసంతృప్తి వర్గాలను తనవైపు మళ్లించుకుంటోంది. బీజేపీ కూడా కొత్త మైదానాలు తెరుస్తోంది. గత ఎన్నికల్లో జీవన్ ప్రభావంతో కాంగ్రెస్ బలపడినా కొన్ని మండలాలు ఇప్పుడు అనిశ్చితంలో ఉన్నాయి. వీటిని తనవైపు తిప్పుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో రాయికల్ మున్సిపాలిటీలో బీజేపీ పట్టు సాధించడమే ఇందుకు నిదర్శనం.గురు?శిష్యుల మధ్య ఈ ఉద్రిక్తత ఓ పూర్తి రాజకీయ యుద్ధానికి దారితీస్తుందా అనేది కీలక ప్రశ్న. జీవన్ రెడ్డి కొత్త పార్టీలో బలపడి, స్వతంత్ర అభ్యర్థులను ప్రోత్సహిస్తే, అడ్లూరి వర్గాలు విడిపోతాయి. అయితే, రహస్య సమావేశాల ద్వారా సమాధానం కనుక్కుంటే, జిల్లా రాజకీయాలపై అడ్లూరి పట్టు సాధించే అవకాశం ఉంటుంది. మంత్రిగా కూడా ఉన్న నేపథ్యంలో ఆయన నిర్ణయాలు ఇప్పుడు పార్టీకి దిశానిర్దేశం కానున్నాయి.

# హైదరాబాద్ లో వినోద విప్లవం

## రాంబో సర్కస్ గ్రాండ్ ఎంట్రీ ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్

హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన రాంబో సర్కస్ ప్రపంచ సర్కస్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ప్రారంభమైంది. వినూత్న ప్రదర్శనలు, అంతర్జాతీయ స్థాయి కళాకారులతో ప్రేక్షకులను అలరించే ఈ సర్కస్, నగర ప్రజలకు ప్రత్యేక వినోదాన్ని అందిస్తోంది. చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో విజయవంతమైన ప్రదర్శనల అనంతరం రాంబో సర్కస్ హైదరాబాద్లో మరింత గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సర్కస్ ప్రదర్శనలు హైదరాబాద్ లోని శ్రీ సత్యసాయి నిగమాగమం ఆడిటోరియంలో ఈ నెల 10 నుండి 19వ తేదీ వరకు జరుగుతాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలతో వారి తల్లిదండ్రులతో కలిసి ఆయన వీక్షించారు.ప్రదర్శనల్లో రింగ్ హెడ్ బ్యాలెన్స్, హ్యూమన్ స్లింకీ, నైఫ్ త్రో, రోలా బోలా, క్విక్ చేంజ్, ఏరియల్ రోప్, స్కేటింగ్ వంటి అనేక వినూత్న, ఉత్కంఠభరిత యాక్ట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. విదేశీ కళాకారుల ప్రత్యేక విన్యాసాలు ఈ కార్యక్రమానికి మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. అత్యాధునిక లైటింగ్, లేజర్ షోలు, ఎల్ ఈ డీ డాన్స్ ప్రదర్శనలు, శ్రావ్యమైన సంగీతం, సాంకేతిక సౌకర్యాలతో ఈ సర్కస్ ప్రదర్శనలు కుటుంబ సమేతంగా ఆస్వాదించగల వినోదంగా రూపుదిద్దుకున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాలపాటు సాగే ఈ ప్రదర్శనలు చిన్నారుల నుండి పెద్దల వరకు అందరినీ అల్లరిస్తున్నాయి. సోమవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 1 గంట, సాయంత్రం 4 గంటలు, రాత్రి 7 గంటలకు ప్రదర్శనలు ఉండగా, శని, ఆదివారాల్లో ఉదయం 11 గంటలతో పాటు నాలుగు షోలు జరుగుతున్నాయి. టికెట్లు ఆన్ లైన్ లో బుక్ మై షో ద్వారా, ప్రదర్శన వేదిక వద్ద అందుబాటులో ఉన్నాయి. 1991లో స్థాపించబడిన రాంబో సర్కస్, భారత సర్కస్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. సాంప్రదాయ సర్కస్ కళలను ఆధునిక సాంకేతికతతో మేళవిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రాంబో సర్కస్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నగర ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై ఈ అద్భుత వినోదాన్ని ఆస్వాదించాలని నిర్వాహకులు సుజిత్ దిలీప్, మామిడాల సంపత్ కోరారు.



# అగ్ని ప్రమాదంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ మృతి



సికింద్రాబాద్ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధి శ్యామలాల్ బిల్డింగ్ సమీపంలో ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి విజయలక్ష్మి అనే రిటైర్డ్ ప్రిన్సిపల్ మృతి చెందింది.ఇంట్లో పై అంతస్తులో నివాసం ఉంటున్న విజయలక్ష్మి ఇంట్లో దేవుడికి దీపం వెలిగిస్తున్న క్రమంలో చీర కొంగుకు అకస్మాత్తుగా నిప్పంటుకుంది.చీరకు నిప్పంటుకున్న వెంటనే భయాందోళనకు గురైన విజయలక్ష్మి బెడ్ రూమ్ లోకి వెళ్లగా ఆ మంటలు దుప్పటికి అంటుకోవడంతో మంటలు తీవ్రత మరింత పెరిగింది. దీంతో ఆమె ఒళ్ళంతా మంటలు అంటుకొని తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఇంట్లో నుండి పొగలు రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అదే ఇంట్లో రెండవ అంతస్తులో తన కూతురు నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ గా పనిచేసి రిటైర్ అయిన విజయలక్ష్మి ఇంట్లోనే ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో ఆమె పూజ చేస్తుందని ఆమె కూతురు తెలిపారు. అకస్మాత్తుగా దేవుడికి వెలిగించిన దీపం ఆమె చీరకు అంటుకొని మంటలు చెలరేగడంతో శరీర భాగాలు కాలిపోయి మృతి చెందినట్లు ఆమె తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు .

## అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీసేలా పారదర్శకమైన విచారణ జరిపించాలి – ఎన్ రామచందర్ రావు

మహేశ్వరం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ బడంగ్ పేట్ గ్రామ వాస్తవ్యులు క్లస్టర్ 1 బీజేపీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారని తెలిసి ఈరోజు ఉదయం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు బిజెపి ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ మరియు ×మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి రామకృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన 150 కోట్ల కుంభకోణాన్ని సాహసోపేతంగా బయటపెట్టిన రామకృష్ణారెడ్డి స్వగృహంలోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం అత్యంత విచారకరమని భారతీయ జనతా పార్టీ అంకితభావం గల నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ కష్ట కాలంలో రామకృష్ణారెడ్డి గారి కుటుంబానికి మరియు కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర శాఖ సంపూర్ణంగా అండగా ఉంటుందని…ఈ అనుమానాస్పద మృతి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీసేలా అత్యంత పారదర్శకమైన విచారణ జరిపించి తీరాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు నివాళులర్పించారు.




## బ్లాక్ స్పాట్ గుర్తింపు.. హెల్మెట్ లేనివారిపై యాక్షన్ కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రభుత్వం అమలు చేస్తుంది. ప్రతి వారం ఒక థీమ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తు మెరుగైన సేవలు అందించేలా జరుగుతుందని కలెక్టర్ మను చౌదరి అన్నారు. రవాణా శాఖ పోలీస్ సమన్వయంతో అరైవ్ అలైవ్ కార్యక్రమం ఈ వారం కొనసాగుతుంది. రోడ్డు భద్రత రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారిస్తు మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఓవర్ స్పీడ్ ,డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్ట్,హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రమాదాలు అందికంగా జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి ప్రజలకు రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం. బ్లాక్ స్పాట్ గుర్తిస్తున్నాం. హెల్మెట్ లేనివారిపై యాక్షన్ తీసుకుంటున్నామని అన్నారు.

# బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ


న్యూఢిల్లీ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఏర్పాటును భారత్ పాకిస్తాన్ల విభజనతో పోలుస్తూ పార్లమెంట్లో చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశమైంది. తేజస్వి సూర్య మతి తప్పి మాట్లాడుతున్నారు సభలో పెట్టిన బిల్లు ఏంటి తేజస్వి సూర్య మాట్లాడిన మాటలు ఏంటని అన్నారు. తేజస్వి సూర్య మాట్లాడుతుంటే కనీసం అడ్డుకునే స్థితిలో కూడా బిజెపి తెలంగాణ ఎంపీలు లేకపోవడం సిగ్గుచేటు.బిజెపి మొదటి నుండి తెలంగాణ వ్యతిరేకి. ప్రధాని మొదలు ఆ పార్టీకి చెందిన కీలక నేతలు పలు సందర్భాల్లో తెలంగాణ ఏర్పాటును కించపరిచేలా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. తెలంగాణకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన సహించబోమని అన్నారు.

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి. రేపిస్టులను టికెట్లు ఇచ్చి ప్రోత్సహించినటువంటి పార్టీ బిజెపి. అట్లాంటి పార్టీ మహిళల హక్కుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. అత్రాస్, ఉన్నావ్ అత్యాచార దోషులను బిజెపిలో చేర్చుకుని ప్రోత్సహించింది ఆ పార్టీ నేతలే. సామ్రాట్ చౌదరి లాంటి రేపిస్ట్ ని ప్రోత్సహించేది కూడా బిజెపినే. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ టాపిక్ డైవర్షన్ కి పాల్పడుతున్నాడు. తెలంగాణ తెచ్చింది, తెలంగాణ కోసం పోరాడింది, ప్రస్తుతం తెలంగాణను అభివృద్ధి చేస్తుంది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ ఏర్పాటులో బిజెపి పాత్ర ఏం లేదని అన్నారు.

# పోగొట్టుకున్న లక్ష రూపాయలు నగదు సొమ్మును ఇచ్చినిజాయితీని చాటుకున్న అర్చకులు సాయిరాం

## అర్చకులు సాయిరాం నిజాయితీ

నందిగామ డబ్బులు, విలువైన వస్తువులు దొరికితే తమ సొంతం చేసుకుంటారుగానీ, పోగొట్టుకున్న వ్యక్తులకు వాటిని అప్పగించాలని ఆలోచించరు. వాటిని చూడగానే మనిషి ప్రవర్తన మారిపోతుంది. కానీ, కొందరు మాత్రం తమది కానిది ఒక్క రూపాయి కూడా ఆయాచితంగా తీసుకోడానికి ఇష్టపడరు. పరుల సొమ్ముకు ఆశపడకుండా ఆత్మాభిమానంతో ఉంటారు.తాజాగా, అలాంటి సంఘటన గురువారం సాయంత్రం నందిగామ శివారు గ్రామీణ ప్రాంతంలో చోటుచేసుకుంది నందిగామ మండలం రాగాపురం నివాసి రుద్రవరం గొర్రెలు కొనడానికి వెళ్లి వస్తూ ఉండగా లక్ష రూపాయల బ్యాగును పోగొట్టుకున్నాడు. ఇంటికి వెళ్లి బ్యాగు లేకపోయేసరికి ఎక్కడ పోగొట్టుకున్నాడో తెలియక బాధపడుతూ ఉన్నాడు.కానీ ఆ రాత్రి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం గొల్లమూడి శివాలయంలో ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్న తొర్లపాటి సాయిరాం కు లక్ష రూపాయలు బ్యాగు రోడ్డుపై దొరికింది.వెంటనే అర్చకులు సాయిరాం గొల్లమూడి శివాలయం గ్రూపులో ఈ సమాచారాన్ని అందించారు సమాచారం తెలుసుకున్న బాధితులు గొల్లమూడి శివాలయం అర్చకుల్ని సంప్రదించారు.శుక్రవారం ఉదయం నందిగామ వినాయకుడి గుడి అర్చకులు ప్రధాన అర్చకులు ఐతపు రఘు శర్మ బాధితులని నందిగామకు పిలిపించి నందిగామ పట్టణ సిఐ ను సంప్రదించి పూర్తి వివరాలు తెలపగా పట్టణ సీఐ ఆదేశాల మేరకు నందిగామ వినాయకుడు ఆలయంలో చైర్మన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో గొల్లమూడి శివాలయం ప్రధాన అర్చకులు చేతుల మీదుగా పోగొట్టుకున్న సొమ్ము నగదు 1 లక్ష రూపాయలు రాఘవపురం నివాసి అయిన వరదబోయిన మురళీకృష్ణ కు అప్పగించారు.పోయిందనుకున్నా లక్ష రూపాయలు సొమ్ము తిరిగి వచ్చేసరికి అర్చకులు సాయిరాం నిజాయితీకి ఫిదా అయ్యాడు. నందిగామ పాత బస్టాండ్ వినాయకుడి గుడి ఆలయంలో భక్తులంతా సన్నివేశాన్ని చూసి సాయిరాం నిజాయితీకి ప్రశంసలు కురిపించారు.



# వరసిద్ధి వినాయక దేవస్థానంలో దొంగల దోపిడి లక్షన్నర రూపాయల నగదు చోరీ.

ఒంగోలు స్థానిక సీతారామపురం, ఉత్తరము వైపునుండి శ్రీగిరి స్కందగిరి వెళ్ళే మార్గం మొదలులో… శ్రీగిరి పై ఉన్న జేసీ గృహమునకు కూతవేటు దూరములో ఉన్న, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో శుక్రవారము (ఏప్రిల్ 17 తేదీ) వేకువన దొంగలు పడి సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలు దోచుకున్నారు. అక్కడికి దగ్గరలో ఉన్న వేప అంకమ్మ తల్లి దేవస్థానంలో కూడా దోచుకోవడానికి దొంగలు ప్రయత్నించారని అక్కడ ఉన్న కొన్ని ఆధారాలను బట్టి తెలిసింది. స్థానిక భక్తులు ప్రజలు తెలిపిన విధంగా శుక్రవారం వేకువన మూడు గంటల సమయంలో దొంగలు ఆలయ హుండీని తెరచి సుమారు హుండీలో ఉన్న ఒకటిన్నర లక్షల రూపాయలను దోచుకోవడం జరిగిందని, ఈ ఆలయం దాదాపుగా 70 సంవత్సరాలుగా అలారారుచున్నదని, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ ఎంతో మతసామరస్యంతో పూజాది కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వినాయక చవితి పర్వదినం నాడు ఎంతో శోభాయమానంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి గణపతి నవరాత్రి ఉత్సవాల సమయంలో ఈ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలోని హుండీని తెరచి భక్తులు వేసిన కానుకలను భక్తుల సహకారంతో ఎంతో వైభవంగా ఆలయ కేంద్రంగా గణపతి నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని, గత 8 నెలలుగా హుండీలో భక్తులు సమర్పించిన కానుకలు సుమారు ఒకటిన్నర లక్షల రూపాయలు ఉంటాయని వాటన్నిటిని దొంగలు దోచుకుపోవడం జరిగిందని, ఈ ప్రదేశంలో దాదాపు రాత్రి 1:00 వరకు ప్రజల సంచారం ఉంటుందని ఈ దొంగతనం ఒకటి తరువాత జరిగి ఉంటుందని తెలిపారు. ఈ సీతారాంపురం పరిధిలో సీసీ కెమెరాలు లేకపోవడం మరియు పోలీస్ గస్తీ తక్కువగా ఉండటం వలన దొంగలకు ఈ ఆలయ హుండీ దోచుకోవడం సులభమైనదని కనుక సీసీ కెమెరాలు ఏర్పాటు, పకడ్బందీగా పోలీస్ గస్తీ ఏర్పాటు చేయడంతో ఈ సీతారాంపురం పరిధి రక్షణ పరంగా బలీయంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా హిందూ ఆలయాలను దోచుకోవడం పరిపాటిగా మారిందని కనుక పోలీస్ శాఖ ఈ దొంగలను పట్టుకొని శిక్షించాలని హిందూ ఆలయాల రక్షణకు, హిందువుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండడానికి తగిన విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సీతారాంపురం ప్రజలు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి భక్తులు కోరుచున్నారు.



## నాగోల్ లో అరైవ్ – అలైవ్ కార్యక్రమం పాల్గోన్న మంత్రి పొన్నం



హైదరాబాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నాగోల్ బాబు జాగ్జీవన్ రామ్ డ్రైవింగ్ సెంటర్ లో అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని అధికారులు , వాహనదారులు , విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి సంతకం చేయించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ,జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, రమేష్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ,ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ,ఆర్టీఏ మెంబర్ శివలాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ,కామినేని హాస్పిటల్ డాక్టర్స్ పాల్గో?న్నారు.

## విద్యాసంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ తుషార్ డూడి

చిత్తూరు విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, ఖైనీలు వంటి పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' పేరుతో విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, కిరాణ షాపుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. 2026 జనవరి నుండి ఇప్పటి వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో మొత్తం 612 కేసులు నమోదు చేసి, రూ.69,500/- జరిమానా అూఖం చట్టం కింద విధించామని తెలిపారు. 2025 వ సంవత్సరంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో మొత్తం 1901 కేసులు నమోదు చేసి, రూ. 2,77,700/- జరిమానా అూఖం చట్టం కింద విధించామని తెలిపారు.జిల్లాలో విద్యాసంస్థలకు సమీపంలోని పాన్ షాపులు, కిరాణా షాపుల్లో సిగరెట్లు, నిషేధిత ఖైనీ, గుట్కా మరియు మత్తు కలిగించే ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

“ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్” కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసులు, ఈగల్ మరియు ఎస్పీ పోలీసులు సంయుక్తంగా విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షాపులు, కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టి, కోట్పా చట్టం (అూఖం ంఃబి, 2003) ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పొగాకు ఉత్పత్తుల వలన ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, వాటి వినియోగాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2003లో కోట్పా చట్టాన్ని అమలు లోకి తీసుకువచ్చిందన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో ఈ ఉత్పత్తులు లభ్యమైతే విద్యార్థులు అలవాటు పడే ప్రమాదం ఉందని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పొగాకు ఉత్పత్తుల విక్రయాన్ని నిలిపివేయాలని జిల్లా ఎస్పీ కోరారు. భవిష్యత్తులో ఈ తరహా తనిఖీలను మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు.

## సైబర్ నేరగాడి అరెస్టు



హైదరాబాద్ సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో నమోదైన డిజిటల్ అరెస్ట్ లో నిందితుడిని అరెస్ట్ చేశామని సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ వెల్లడించారు. నిందితుడు గజర్ల అవినాష్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 12 లక్షలు రికవరీ చేశాం. నిందితుడు సదానందం అనే బాలానగర్ కు చెందిన వృద్ధుడిని డిజిటల్ అరెస్ట్ చేసి 42 లక్షలు కొట్టేశాడు. 15 రోజులు పాటు డిజిటల్ అరెస్ట్ చేసి 42 లక్షలు నాలుగు మ్యూల్ అకౌంట్ ల్లోకి ట్రాన్స్ఫర్ చేశారు. నిందితుడు అవినాష్ డేటా ఎంట్రీ జాబ్ కోసం కంబోడియా వెళ్ళాడు. అక్కడ భారతీయులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడిన నెట్వర్క్లో చేరాడు. తర్వాత తానే స్వయంగా కంబోడియా నుండే సైబర్ మోసాలు చేయడం మొదలు పెట్టాడు. ఫిబ్రవరిలో బాలానగర్ లో ఉండే వృద్ధుడికి కాల్ చేసి మొబైల్ నెంబర్ పై 17 కేసులు ఉన్నాయని భయపెట్టాడు. సీనియర్ సిటిజన్ కాబట్టి ఇంట్లో విచారణ చెయ్యాలి అని భయపెట్టాడు. వీడియో కాల్ లో విచారణ పేరుతో మరో వ్యక్తి వచ్చి మీ మొబైల్ నెంబర్ అనేక వివాదంలో ఇరుక్కుంది అని భయపెట్టాడు . ఇలా బెదిరించి ఆ వృద్ధుడి వద్ద 42 లక్షలు నాలుగు అకౌంట్ లోకి మళ్ళించారు. కంబోడియాలో ఉంటూ అక్కడ వాళ్ళు కళ్ళగప్పి నిందితుడు అవినాష్ బాధితుడి డబ్బును తెలంగాణ ఏపీలో ఉన్న మ్యూల్ అకౌంట్ లోకి మళ్ళించారు. ఇదే కేసులో భాగంగా వైజాగ్, బాంబే కు వెళ్ళాము.. అంతకుముందు ఇదే కేసులో నలుగురిని అరెస్ట్ చేశాము. వారిని భిన్న కోణాల్లో విచారిస్తే అవినాష్ విషయం తెలిసింది. మార్చిలో అవినాష్ ఇండియాకు వచ్చాడు.. చాకచక్యంగా అతన్ని అరెస్ట్ చేశాము. అరెస్ట్ సమయంలో కమీషన్ కింద అతను తీసుకున్న 12 లక్షలు కూడా స్వాధీన చేసుకున్నాం..నిందితుడిపై మరికొన్ని కేసులు కూడా ఉన్నాయని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద డబ్బును సీజ్ చేయడం ఇది మొదటి సారి..డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు.. ఇలాంటి మోసాల పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలని అయన అన్నారు.


## మే 1న శ్రీ కపిలేశ్వరాలయంలో పత్ర పుష్పయాగం

తిరుపతిలోని శ్రీ కపిలేశ్వర స్వామివారి ఆలయంలో మే 1వ తేదీన పత్ర పుష్పయాగ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకు ముందురోజు ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరుగనుంది.మే 1న ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారు, శ్రీ కామాక్షి అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, మహా పూర్ణాహుతి, కలశాభిషేకం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, పంచామృతం, చెరకు రసం, కొబ్బరి నీరు, విభూతి, పసుపు, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహిస్తారు.ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహోత్సవం జరుగనుంది. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, కనకాంబరం వంటి పుష్పాలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్పయాగం నిర్వహించనున్నారు.సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ చంద్రశేఖర స్వామి, మన్మోహిని అమ్మవార్ల తిరువీధి ఉత్సవం భక్తులను అలరించనుంది.లోకక్షేమం కోసమే కాకుండా ఆలయంలో అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తుల వల్ల జరిగిన లోపాల నివారణార్థం పత్ర పుష్పయాగాన్ని నిర్వహిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

## మైదుకూరు పట్టణం కడప రోడ్డులో నాసిరకంగా డ్రైనేజీ పనులు..

### నాసిరకం పనులపై మండిపడుతున్న స్థానికులు. .వైసిపి రైతు సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

కడప వైసీపీ యువనేత భరత్ కుమార్ రెడ్డి, కడప జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఏవి రమణ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైనేజీ పనులు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ లేకుండా సివిల్ఇంజనీర్ పర్యవేక్షణ లేకుండా పనులు



చేస్తున్నారన్నారు. కడప రోడ్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఇప్పటివరకు ఏ అధికారి కనీసం కన్నెత్తి చూడలేద అన్నారు.. ఒకచోట నాలుగు అడుగులు మరోచోట రెండు అడుగులు మాత్రమే డ్రైనేజీ కాలువ నిర్మాణం చేస్తున్నా రన్నారు. మున్సిపాలిటీ అధికారులను అడిగితే పొంతన లేని సాకులు చెబుతున్నా రన్నారు. కాంట్రాక్టర్ ఇష్టం వచ్చిన రీతిలో నిర్మాణాలు చేస్తుంటే అధికారులు వత్తాసు పలుకుతున్నా రన్నారు.. కడప జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఏ వి రమణ మాట్లాడుతూ.. కడప రోడ్డులో జరుగుతున్న కాలువల అవినీతి నిర్మాణాల కు అధికారులు వత్తాసు పలుకుతున్నారు.. గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో మూడున్నర అడుగుల వెడల్పు పొడవుతో డ్రైనేజీ కాలువ ఉండే దన్నారు. ప్రస్తుతం రెండు అడుగుల హైట్ తో కింద పునాది నిర్మాణం లేకుండా నిర్మాణం చేస్తున్నా అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవచూపి అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాల నీ డిమాండ్ చేశారు. పన్నులు పెంచారు గాని మౌలిక సదుపాయాలు పెంచే బాధ్యత అధికారులకు లేదా.. డ్రైనేజీ నిర్మాణం నాణ్యతగా చేపట్టకపోతే ప్రజా సంఘాలు రైతు సంఘాలు స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### మైదుకూరులో అగ్నిమాపక వారోత్సవాలు

కడప అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 2026లో భాగముగా 4వ రోజు కేంద్రాధికారి శ్రీ ఎస్.అన్వర్ భాష గారి ఆధ్వర్యంలో మైదుకూరు కేంద్రం నుండి బయలుదేరి బద్వేల్ రోడ్డు నందు ఉన్న శ్రీ శాంతినికేతన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కరపత్రాలు పంచి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు బహుళ అంతస్తులు ఏ విధంగా బయటికి రావలెను, పొగ గదిలో చిక్కుకున్న వారిని ఎలా బయటికి తీసుకొని రావలెను నీళ్లలో పడిన వాళ్లను ఎలా రక్షించవలెను మరియు గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రెస్క్యూ మెథడ్స్ , సి పి ఆర్ ప్రయోగపూర్వకంగా చూపించడం అయినది.ఈ కార్యక్రమం నందు హెడ్మాస్టర్ మదన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ కోటి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం అయినది .ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 101, 8790201101 ఛ 9963737634 కు ఫోన్ చేయమని తెలిపారు

## నిర్దేశిత గడువులో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి : టిటిడి జేఈవో డా. ఎ. శరత్

తిరుపతి, తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతీ చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని నిర్ణయించిన గడువులో పూర్తి చేయాలని టిటిడి జేఈవో (వైద్యం ఛ విద్య) డా. ఎ. శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ప్రతి ఫ్లోర్లో ఒక గదిని మోడల్ యూనిట్గా అభివృద్ధి చేసి, ఆ గదిలో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎక్విప్మెంట్ తదితర సదుపాయాలను సమగ్ర ప్రణాళికతో ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని గదుల్లో ఆమోదిత లేఅవుట్కు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు.పెండింగ్ పనులను సంబంధిత విభాగాలు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి గదిలో రోగి సేవలకు అవసరమైన మెడికల్ మరియు సపోర్ట్ సదుపాయాలు నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రముఖ ఆసుపత్రులలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులపై నివేదికలు సేకరించి అమలు చేయాలని సూచించారు.అనంతరం నూతన భవనంలోని 6 అంతస్తుల గదులు, పై అంతస్తులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఈ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఎస్.ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, డిఈ సరస్వతి, డిప్యూటీ ఈఈ హర్షవర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలి

హైదరాబాద్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ పోరాటాలు కొనసాగుతాయని తెలంగాణ ఉద్యోగ , ఉపాధ్యాయ , పెన్షనర్ల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి అన్నారు. ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను, న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నాంపల్లి లోని హైదరాబాద్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం లచ్చిరెడ్డి మాట్లాడుతూ... తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు దశల వారిగా కార్యక్రమాలను చేపట్టామన్నారు. పెన్షనర్స్ కు నగదు రహిత చికిత్స , సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ ను అమలు చేయాలని , పెండింగ్ బిల్లులు డీఏల విడుదల తదితర సమస్యల పరిష్కారం కోసం జేఏసీ పని చేస్తుందన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ , 61 ఏళ్ళు నిండిన విఆర్ఏ వారసులకు ఉద్యోగులు కల్పించాలని కోరారు. జూన్ 2 వ తేదీ వరకు పీఆర్సీ అమలు చేయాలని లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు.

## మాజీ సర్పంచ్ బాలస్వామి మృతి పలు నేతల సంతాపం



బ్రహ్మంగారిమఠం మండల మద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సోమిరెడ్డి శ్రీపల్లె మాజీ సర్పంచ్, మండల కోఆప్షన్ సభ్యులు సోమిరెడ్డిపల్లె బాలస్వామి గురువారం మృతి చెందారు ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంగా ఉండి మంచానికే పరిమితమై ఉన్నారు ఈయన మరణ వార్త తెలుసుకొని ఆయన భౌతిక కాయానికి మండల,ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికారి రా వ ు చ ం ద్రా రె డ్డి , పో చ ం రె డ్డి , పాలరామిరెడ్డి,వైయస్సార్సీపి నాయకుడు సిద్ధారెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ సాంబశివరెడ్డి, వైసీపీ నేత ఎత్తపు వెంకటసుబ్బారెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తెలియజేశారు. అనంతరం బాలస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## వైస్సార్సీపీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా బోగిరెడ్డి సిద్దారెడ్డి



బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లి పంచాయితీ మద్దిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన భోగి రెడ్డి బాల సిద్ధారెడ్డి (ఏఅః)గారిని నియమించిన వైస్సార్సీపీ పార్టీ అధిష్టానం. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూ నన్ను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ పదవిని ఇచ్చినందుకు నేను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి,ఎం పి అవినాష్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి కి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పోచమ రెడ్డి రవీంద్రానాథ్ రెడ్డి కి, జిల్లా పరిషత్ చైర్మెన్ ముత్యాల రామగోవింద రెడ్డి,ధన్యవాదాలు అని వైయస్సార్సీపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు

## నాసిరకంగా జాతీయ రహదారి పనులు

### పడిపోయిన సిమెంటు లారీ : ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్

బ్రహ్మంగారిమఠం బద్వేలు నెల్లూరు జాతీయ రహదారి ఎన్ హెచ్ 67 రహదారి నిర్మాణం నాసిరకంగా పనులు జరిగాయని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ బద్వేలు నెల్లూరు జాతీయ రహదారి పనులు తొందరగా పూర్తి చేసి రహదారి ప్రారంభించాలనే తొందరలో పనులు నాసిరకంగా చేయడం వళ్ళ ఎన్హెచ్67 రహదారిపై అనేక చోట్ల రోడ్లు కృంగిపోవడము కల్వర్టు లు కృంగిపోవడము రోడ్డు నేర్రెలుబారడం వంటివి జరగడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ఈరోజు ఉదయం మడకలవారిపల్లి దగ్గర సిమెంటు లారీ సైడ్ కు దిగడంతో కల్వర్టు కృంగి లారీ బోల్తా పడటం జరిగింది . అదేవిధంగా మైదుకూరు మండలం తువపల్లె ఫ్లైఓవర్ మధ్యలో రోడ్డు నేర్రలు భారీ ఇప్పటికి రోడ్డు బ్లాక్ లో ఉంది. రోడ్డు పూర్తి చేయాలనే తొందరలో సూచిక గుర్తులు సరిగా లేకుండా కల్వర్టు నిర్మాణం సరిగా పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించారని ఆయన అన్నారు. ఎన్ హెచ్ 67 జాతీయ రహదారులకు బ్రహ్మంగారుమఠం మండలం రేకలకుంట పంచాయతీ లో భూములు కోల్పోయిన రైతులకు కొంతమందికి నేటికీ పరిహారం అందలేదు. వీటిపైన రెవెన్యూ అధికారులు గానీ జాతీయ రహదారుల అధికారులు గానీ భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో కాలయాపన చేస్తూ రైతులకు మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని అదేవిధంగా జాతీయ రహదారి కి కేటాయించిన భూముల్లో లబ్ధిదారులకు రావాల్సిన పరిహారాన్ని ఇప్పటికైనా అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. నాయకులు రామకృష్ణ, మునిరత్నం పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి. ఈనెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ కాళేశ్వరం, అనంతరం కాటారం మండలం నస్తురుపల్లిలో రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు పటిష్టమైన బందోబస్తు కేటాయించిన విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నస్తూర్ పల్లి బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభా స్థలి వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని డీపీవోకు సూచించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. చేపట్టనున్న పనులను పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ కు సూచించారు. హెలి ప్యాడ్, అప్రోచ్ రోడ్డు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే పబ్లిక్ మీటింగ్ వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పిఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రాంతాల్లో లైటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో పాటు అంబులెన్సులు సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాళేశ్వర దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయాలని ఈఓను ఆదేశించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

**రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్**
**ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం**
**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**
**డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ, అవగాహన**









**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ - 17(ప్రజాబలం ప్రతినిధి)**వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ..ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు.పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. 'రహవీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెండి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే, వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు.ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహవీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం ఇస్తామని తెలిపారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని,ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఓవర్ స్పీడ్,తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలు 80 కిమీ వేగ పరిమితి లోపలే నడపాలని,ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న స్పీడ్ సైన్ బోర్డులను పాటించాలని సూచించారు.సీట్ బెల్ట్ ధరించకపోవడం,హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని,దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు.ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటి మీటింగ్ ఆర్అండ్ బీ,పీఆర్,పోలీస్,రవాణా శాఖా,ఆర్టీసీ అధికారులతో సమావేశం పెడుతున్నామని,బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, నివారణ చర్యలు,సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలతో ఎంతో మేలని, వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలు వాడాలని సూచించారు.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ...ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో 08 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. కొదురుపాక బ్రిడ్జ్ చౌరస్తా, నందికమాన్ చౌరస్తా, వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ చౌరస్తా,సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పెద్దూర్,
ఎల్లారెడ్డిపేట హెచ్పి పెట్రోల్ బాంక్ వద్ద, తంగళ్ళపల్లి పద్మనగర్,, సారంపల్లి లుగా గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని వాహనాదాహరులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. జిల్లాలో వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

అనంతరం వాహనాల డ్రైవర్లతో కలసి రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత,

తహసీల్దార్ మహేష్ కుమార్, సీ.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,మధుకర్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, సురేష్,ఎస్.ఐ లు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా శుక్రవారం రామిరెడ్డి మండలంలోని పోషనిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని సమీక్షించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు.

ప్రతి వరి సంచికి 40.600 కిలోల తూకం ఉండేలా ఖచ్చితంగా కొలవాలని ఆయన ఆదేశించారు. తూకం ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అనంతరం సన్న దాన్యం నాణ్యతను మిషన్ ద్వారా పరీక్షించి, తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

అలాగే కేంద్రంలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, నిల్వ సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, dm శ్రీకాంత్, ఎఓశీ రామ్మోహన్, ఎతీశీ సుమలత, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

# విద్యుత్ ఆర్టిజన్ ,పీసురేటు కార్మికుల సమ్మె విరమణ

**ఫలించిన విద్యుత్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో ట్రాన్స్కో సీఎండీ తో జేఏసీ చర్చల ఫలవంతం.**
**సహకరించిన అధికారులకు యూనియన్లకు జేఏసీ నాయకులకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు ఎం ప్రసాద్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజాబలం)** ఖమ్మం విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 10 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరవధిక సమ్మె విజయవంతంగా కొనసాగిది. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత, క్రమశిక్షణ ప్రశంసనీయం జేఏసీ రాష్ట్ర నాయకులు, శాసన మండలి సభ్యులు అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలసి కార్మికుల 6 ప్రధాన డిమాండ్లను వివరించారు డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే సమ్మెను విరమించి ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ తో చర్చలు జరపాలని సూచించారు. అదే సమయంలో సీఎండీ కి కూడా కార్మికులతో చర్చలు నిర్వహించాలని ఆదేశించారు.

దీననుసరించి, జేఏసీ నాయకులు సమ్మెను విరమించి సచివాలయంలో ట్రాన్స్కో సీఎండీ గారిని కలిశారు సీఎండీ కార్మికుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, ఫైనాన్షియల్ భారంలేని అంశాలపై ఈరోజే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు అదేవిధంగా, ఎటువంటి అండర్‌టేకింగ్ లేకుండా అన్ కండిషనలి కార్మికులు డ్యూటీలో చేరాలని డైరెక్టర్ హెచ్ ఆర్ డి మరియు సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ఆర్టిసన్, అన్‌మ్యాండ్ మరియు పీస్ రేట్ కార్మికులు వెంటనే డ్యూటీలో చేరాలని జేఏసీ విజ్ఞప్తి చేస్తోంది మనమందరం ఐక్యంగా, శాంతియుతంగా పోరాడి ఒక ముఖ్య దశకు చేరుకున్నాము. డిమాండ్లపై సానుకూల స్పందన రావడం ద్వారా కార్మికులకు పాక్షిక విజయం లభించింది ఎవరూ అధైర్యపడవద్దు. మన సమస్యలు న్యాయబద్ధమైనవే కావడంతో త్వరలోనే పూర్తి పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాము.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 22,000 మంది ఆర్టిసన్ అన్‌మ్యాండ్ మరియు పీస్ రేట్ కార్మికులందరికీ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు భివందనాలు తెలియజేస్తున్నాము

# పేద విద్యార్థినుల భవిష్యత్తుకు భరోసా: కేటీఆర్ చేతుల మీదుగా లాప్‌టాప్‌ల పంపిణీ



పేద విద్యార్థినుల విద్యా సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న 'టచ్ ఏ లైఫ్' (Touch A Life) ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ నంది నగర్‌లోని కె.టి. రామారావు (కేటీఆర్) నివాసంలో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం జరిగింది. మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సారధ్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు విభూతి జైన్, రీనా హిందోచా విద్యార్థినులతో కలిసి కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడిన కేటీఆర్, వారి విద్యా ప్రగతిని అడిగి తెలుసుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు మరియు వారి అకడమిక్ వృద్ధికి మద్దతుగా కేటీఆర్ స్వయంగా లాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, స్వయం సమృద్ధి సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకుని, ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడాలని ఆయన హితబోధ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ పంపిణీ చేసిన లాప్‌టాప్‌లను అందుకున్న నామాల రేష్మ, సలికంటి శ్రీవాణి, చింతగుట్ట వేదశ్రీ, ధుళ్ల రాజేశ్వరి, అతికా బారి, సనా సుల్తానా మరియు కర్రె ఆర్తి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఫౌండేషన్ వ్యవస్థాపకులు విభూతి జైన్ మరియు రీనా హిందోచా మాట్లాడుతూ,తెలంగాణవ్యాప్తంగా బస్తీలు మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినులను గుర్తించి, వారికి స్కాలర్‌షిప్‌లు, మెంటార్‌షిప్ మరియు నిరంతర మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే తమ లక్ష్యమని వివరించారు.

ఫౌండేషన్ చేస్తున్న ఈ క్షేత్రస్థాయి కృషిని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. సమగ్ర సమాజ నిర్మాణంలో ఇటువంటి సంస్థల పాత్ర మరువలేనిదని, భవిష్యత్తులోనూ తన వంతు సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. బాలికల విద్య మరియు సాధికారతకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థిని చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో గొప్పదన్నారు. త్వరలో మరోసారి ఫౌండేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం సమన్వయం చేసిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమను అభినందించారు.

ఈ సమావేశం విద్యార్థినులలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని, తమ కలలను సాకారం చేసుకునేందుకు ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌లో ఘనంగా ప్రారంభమైన ICON 2026 -- ఐసీఎఫ్ఏఐ కాన్ఫరెన్స్ ఆఫ్ నేషన్స్ 10వ ఎడిషన్




**హైదరాబాద్, ఏప్రిల్ 17, 2026:** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ఐఎఫ్హెచ్ఈ హైదరాబాద్‌లో ఐసీఎఫ్ఏఐ కాన్ఫరెన్స్ ఆఫ్ నేషన్స్ (ICON 2026) 10వ ఎడిషన్‌ను శుక్రవారం ఐఎఫ్హెచ్ఈ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభించారు. ఏప్రిల్ 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్టాత్మక డిప్లొమాటిక్ సిమ్యులేషన్ కాన్ఫరెన్స్‌కు ఇది శ్రీకారం చుట్టింది. ప్రత్యేకమైన 10వ ఎడిషన్‌గా నిర్వహిస్తున్న ICON 2026 "డిప్లొమసీ రీడిఫైండ్" అనే థీమ్‌తో ప్రాంతంలో ప్రముఖ విద్యార్థి ఆధ్వర్యంలో జరిగే యునైటెడ్ నేషన్స్ సిమ్యులేషన్ కార్యక్రమంగా నిలుస్తోంది. విద్యార్థుల్లో దౌత్య నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, విధాన విశ్లేషణ, చర్చా సామర్థ్యం, నిర్మాణాత్మక వాదనలను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థల నుంచి 3000కి పైగా విద్యార్థి ప్రతినిధులు పాల్గొనడం విశేషం.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి గౌరవనీయ శ్రీ జస్టిస్ జి.వి. సీతాపతి హాజరయ్యారు. ఆయన తన ప్రసంగంలో సమాజానికి బాధ్యతగల నాయకులను తీర్చిదిద్దడంలో దౌత్యం, చట్ట అవగాహన, విధాన పరిజ్ఞానం కీలకమని పేర్కొన్నారు. అకడమిక్ జ్ఞానాన్ని ప్రాయోగిక అనుభవంతో అనుసంధానించే ICON వంటి వేదికలను ఏర్పాటు చేస్తున్న ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌ను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమానికి ఐఎఫ్హెచ్ఈ హైదరాబాద్ వైస్ చాన్సలర్ (ఇన్‌చార్జ్) ప్రొఫెసర్ (డా.) టి. కోటి రెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, వాదన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని ఆయన పేర్కొన్నారు.




డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) పూజారి రవిశేఖరరాజు ప్రారంభ ప్రసంగంలో అతిథులు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులను స్వాగతించారు. ICON సంవత్సరాలుగా ప్రతిష్టాత్మక అకడమిక్ వేదికగా ఎదిగిందని, ఇది క్రమశిక్షణతో కూడిన చర్చలు మరియు మేధోపరమైన చర్చలకు ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

ICON 2026 థీమ్ "డిప్లొమసీ రీడిఫైండ్" గురించి డీన్ ప్రొఫెసర్ (డా.) వై. ప్రతాప్ రెడ్డి వివరిస్తూ, గ్లోబల్ గవర్నెన్స్, పబ్లిక్ పాలసీ, అంతర్జాతీయ దౌత్య వ్యవస్థలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించడం ఈ కాన్ఫరెన్స్ లక్ష్యమని తెలిపారు.

అసిస్టెంట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్) డా. ఎ. అరుణ్ కుమార్ స్వాగత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థుల కృషిని ఆయన ప్రశంసించారు.

ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ICON 2026 కన్వీనర్ శ్రీమతి శ్రీదేవి డి. శేట్ ఈ కార్యక్రమం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఆమె మాట్లాడుతూ, "ICON 2026 అకడమిక్ ప్రతిభ, సహకారం, నాయకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తోంది. 3000కి పైగా విద్యార్థుల పాల్గొనడం ఈ వేదిక ప్రాముఖ్యతను స్పష్టంగా చూపుతోంది. పాల్గొనే వారికి విలువైన మరియు మేధోపరమైన అనుభవాన్ని అందించడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

కార్యక్రమం ముగింపులో శ్రీమతి శ్రీదేవి డి. శేట్ కృతజ్ఞతలు తెలిపారు.

మూడు రోజుల పాటు జరిగే ఈ కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల మాదిరి సమావేశాల్లో పాల్గొని సమకాలీన విధానాలు, చట్ట, పరిపాలన మరియు దౌత్య అంశాలపై చర్చలు జరుపనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశోధన, ప్రజెంటేషన్, చర్చ, చర్చా నైపుణ్యాలు, నిర్ణయాత్మక సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి.

ICON 10వ ఎడిషన్ సందర్భంగా ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ భవిష్యత్ న్యాయవాదులు, విధాన రూపకర్తలు, దౌత్య నిపుణులను తీర్చిదిద్దే ప్రముఖ అకడమిక్ వేదికగా తన స్థాయిని మరింత బలపరుస్తోంది.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** ఏప్రిల్ 17, 2026 । నిర్మల్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.

అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే63 వద్ద భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ విచారణ.

## ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. ఎస్ లత

జగిత్యాల: ఏప్రిల్ 17 జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల గ్రామ పరిధిలోని నేషనల్ హైవే?63 వద్ద భూ సంబంధిత అంశాలపై ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి.ఎస్ లత మాట్లాడుతూ ప్రత్యక్షంగా స్థలాన్ని సందర్శించి, సంబంధిత భూసమస్యలు, సరిహద్దులు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. స్థానిక రైతులు, భూ యజమానుల నుండి అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూ రికార్డుల సరిదిద్దడం, అవసరమైన ధృవపత్రాల జారీ, మరియు చట్టబద్ధమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించి, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా సేవలు అందించడానికి చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు.ఈ పరిశీలనలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ హాకిమ్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ వారోత్సవాలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17 ఏటూరునాగారం** తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో భాగంగా ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలలో సూపరిటెండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారుఈ అవగాహన కార్యక్రమంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఫైర్ ఎక్స్ టీం గ్విసర్ ను ఉపయోగించే పద్ధతి అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నా రోగులను బయటికి ఎలా తీసుకురావాలో డెమో ద్వారా సిబ్బందికి వివరించారు అగ్ని ప్రమాదం సంభవించితే సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 101 మరియు అగ్నిమాపక కేంద్రం నెంబర్ 87126 85772 సమాచారం అందియగలరని తెలిపారు అగ్ని ప్రమాదాలు సంభవించిన దానిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారుఈ సంవత్సరం సురక్షిత పాఠశాలలు సురక్షిత ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమంలో సామాజిక వైద్యశాల వైద్యులుశ్రీనివాస అగ్నిమాపక అధికారి అగ్నిమాపక సిబ్బంది అనిల్ భార్గవ్మధుసూదన్ రాజేందర్ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17 ఏటూరు నాగారం** చిన్నబోయినపల్లిలో నిర్వహించిన "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమం, సర్కారు బడిపై ఉన్న అపోహలను తొలగిస్తూ ఒక గొప్ప మార్పునకు పునాది వేసింది. కేవలం పిల్లలను బడిలో చేర్పించడమే కాకుండా, మన విద్యా వ్యవస్థపై ప్రజల్లో బలమైన నమ్మకాన్ని పెంచేలా ఈ కార్యక్రమం సాగడం విశేషం..

ఏ వ్యవస్థలోనైనా మార్పు అనేది బాధ్యత గల వ్యక్తుల అడుగు నుంచే మొదలవ్వాలని ఈ వేదిక నిరూపించింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వయంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి అందరిలో భరోసా నింపారు. "మాకు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై, ఇక్కడ లభించే బోధనా ప్రమాణాలపై పూర్తి నమ్మకం ఉంది. మా పిల్లలు ఇక్కడ చదివితేనే సమాజంలో చైతన్యం వస్తుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వారు ప్రకటించడం తల్లిదండ్రుల్లో ఉన్న సందేహాలను పటాపంచలు చేసింది. అదే సమయంలో, ఒక మహిళా విద్యావేత్త తన అనుభవాన్ని పెంచుకుంటూ–ప్రైవేట్ స్కూళ్లలో భారీ ఫీజులు కట్టించుకుంటున్నారే తప్ప, పిల్లల్లో సహజమైన తెలివితేటలు పెరగడం లేదని, కార్పొరేట్ చదువులు కేవలం మార్కుల కోసమే పనికొస్తున్నాయని వివరించారు. నాణ్యమైన చదువు మన బడిలోనే దొరుకుతుందని నమ్మి ఆమె తన పిల్లలను ఇక్కడ చేర్పించడం అందరినీ ఆలోచింపజేసింది.

ప్రభుత్వ నివేదికల ప్రకారం, ఒక్కో విద్యార్థి చదువు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ. 1.10 లక్షల వరకు ఖర్చు చేస్తోంది. బూట్లు, బట్టలు, పుస్తకాలతో సహా 21 రకాల వస్తువులను ఉచితంగా ఇస్తూ, బలమైన ఆహారాన్ని అందిస్తోంది. అమెరికా వంటి గొప్ప దేశాల్లో కూడా ప్రభుత్వ బడులే అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉన్నాయి. మన దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్న కలెక్టర్లు, డాక్టర్లు ఒకప్పుడు సర్కారు బడిలో చదివిన వారే. ఈ స్ఫూర్తితోనే ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ సర్పంచ్ సహా పాలకవర్గ సభ్యులంతా తమ పిల్లలను ప్రభుత్వ బడికే పంపిస్తామని సామూహికంగా ప్రతిజ్ఞ చేయడం విప్లవాత్మకమైన మార్పు.

# జాగ్రత్తలు పాటిద్దాం ఎండ తీవ్రత నుండి సురక్షితంగా ఉందాం, తోటివారికి అవగాహన కల్పిద్దాం

## చిటమట రఘు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు...

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17 ఏటూరునాగారం** ఏటూరు నాగరం మండల ప్రజలందరికీ బీస్వి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మాట్లాడుతూ



ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలి దూదితో నేయబడిన తెలుపు/లేత రంగు పలుచటి వస్త్రాలను ధరించాలి...బి

- బహిరంగ ప్రదేశాలలో నెత్తికి టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలి...
- బిఉప్పు కలిపిన మజ్జిగ గ్లూకోజు కలిపిన నీరు ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము (రా=సా) తీసుకోవాలి. వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించాలి...బి

చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలి...

- బాధితులని ఫ్యాను క్రింద ఉంచాలి సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి... ప్రజలందరికీ కోరారు

# వీర్లపల్లి ఎక్కువమంది కూలీలకు పని కల్పించిన క్షేత్ర సహాయ కూడు వెంకటేష్ కి ప్రైజ్ మనీ అవార్డు




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం)** మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా :జిల్లాకార్యాలయంలోకార్యాలయంలో మన వీర్లపల్లి గ్రామపంచాయతీ కి సంబంధించిన క్షేత్ర సహాయకుడు వెంకటేష్ గారిని పంచాయతీరాజ్ కమిషనర్ ఎక్కువ మంది కూలీలకు పని కల్పించినందుకు గాను గత 15 రోజుల కింద 1000 ప్రైజ్ మనీ అవార్డు కింద ప్రకటించినందుకు అట్టి చెక్కును డిఆర్డిఓ శ్రీనివాస్ శ్రీమతి ఏపిడి సరళ మేడమ్ వీర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గార్ల సమక్షంలో శాలువాతో సన్మానించడం జరిగినది అదేవిధంగా వారికి ప్రకటించిన ప్రైజ్ మనీ కూడా ఇవ్వడం జరిగింది అని తెలిపారు అదేవిధంగా దామస్తపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ 189కూలి ల తో పని చేయించారు దామస్తపూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ను కూడా సన్మానించడం జరిగింది. అదేవిధంగా భూచన్పల్లి గ్రామంలో 189 మంది కూలీలతో పని చేయించారు కాబట్టి వారిని కూడా డిఆర్డిఓ శాలువాతో సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సైదులు డిఆర్డిఓ కార్యాల యం. వెంకటేష్ మర్పల్లి ఏ వివో అంజిరెడ్డి పాల్గొన్నారు

## గ్రామీణ పంచాయతి రాజ్ మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రం అందజేసిన మల్లూరు ఈవో వీరస్వామి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17 మంగపేట** మంగపేటలో మండలంలోని మల్లూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుంచి మే 6 తేదీన వరకు జరుగు. శ్రీ హిమాచల లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కు హాజరుకావాలని కోరుతూ పంచాయతీరాజ్ శిశు సంక్షేమ మంత్రి సీతక్క గారికి ఆహ్వానం అందజేసిన మల్లూరు దేవదాయ శాఖ ఈవో వీరస్వామి



## ములుగు జిల్లా ఏజెన్సీ మండలాలలో గ్రామాలలో ఉన్న బెస్త (గంగాపుత్రులకు) తీరని అన్యాయం జరుగుతుంది.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17 ఏటూరునాగారం** బెస్త (గంగపుత్ర,)గూండ్ల కులాల పేర్లు బీసీ1 ఏ జాబితాలో అధి కారికంగా ఉన్నప్పటికీ ఇటీవల సామాజిక ఆర్థిక సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన జాబితాలో తమ కులాల పేర్లు పొందుపరచ కపోవడం దారుణమని ఏటూరునాగారం బెస్త సంఘం నాయకులు బట్టు గోపి అన్నారు.

బట్టు గోపి అధ్యక్షతన ఏటూరునగరం మండల కేంద్రంలోని శివాలయం దగ్గరలో బెస్త సంఘం ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ గంగాపుత్ర ఏక సంఘంల నిర్మాణం అధ్యక్షులు వెంపటి సైదులు, ప్రధాన కార్యదర్శి గోధుమల సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షులు కుదిరిపాక ఆనంద్ కుమార్, గోధుమల సోమన్న, ప్రచార కార్యదర్శి పూస.యాకన్న పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బెస్త (గంగపుత్ర) ఏక సంఘాల నిర్మాణం అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ జాబితాలో ఉప కులాల పేర్లను మాత్రమే పేర్కొని బెస్త (గంగాపుత్ర) గూండ్ల కులాలను విస్మరించారని ఆరోపించారు.దీనిపై అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై బీసీ కమిషన్ జోక్యం చేసుకోవాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సైతం దీనిపై దృష్టి సారించి బెస్త,(గంగపుత్ర) గూండ్ల కులాల వారిని గుర్తించాలన్నారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా బెస్త,(గంగాపుత్ర) గూండ్ల కులస్థులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అంతేకాకుండా ములుగు జిల్లా లోని అన్ని ప్రాంతాలలోని నివసిస్తున్న బెస్త (గంగపుత్ర) కులస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే వచ్చే అన్ని మౌలిక సదుపాయాలు అందించాలని చెరువుల కుంటలపై బెస్త (గంగాపుత్రులకు)హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు

. ఈ కార్యక్రమంలో. పెద్ద బోయిన సర్వేష్, బట్టు కొమరయ్య, పెద్దబోయిన నర్సింగరావు,రెబ్బల సత్యం,పెద్ద బోయిన బాలకృష్ణ, ఎరకట్ల రామకృష్ణ, పెద్ద బోయిన అర్జున్, బట్ట తిరుపతి, ఎర్రకట్ల వెంకట నరసయ్య, పెద్ద బోయిన సమ్మయ్య, బట్ట నరసయ్య, బట్ట మల్లేష్, పెద్దబోయిన రవి, కంపెల భాగ్య,తోకల. సమ్మయ్య, పెద్ద బోయిన రాజేందర్, తాండ్ర శీను, కూనారాపు రాములు. తదితర బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గోల్డెన్ అవర్ ప్రాధాన్యతపై అవగాహన

### రోడ్డు ప్రమాదాల నివారణకు "అరైవ్ అలైవ్" కార్యక్రమం -- ప్రాణాలను కాపాడిన వారికి నగదు బహుమతి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 17:**ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్ లో బాధితులను ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడిన వారికి 25 వేల రూపాయల పారితోషకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.

శుక్రవారం నాగోల్ లోని ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న నిర్లక్ష్యాలు, పొరపాట్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం కాకుండా అచేతనంగా బెడ్డుకే పరిమితమైనవారు ఉన్నారని అన్నారు. ఈ ప్రమాదాల వల్ల వీరే కాకుండా వీరి కుటుంబాలు రోడ్డున పడి అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. అందుకే ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో వందలాదిమంది చనిపోతున్నారని వీటి నివారణ అర్థం ద్వారా వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని మంత్రి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా అందులో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే విజయవంతం అవుతుందని మంత్రి తెలిపారు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో ప్రతి వారం ఒక థీమ్ తీసుకొని దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ వారం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పోలీసు ట్రాన్స్పోర్ట్ రెవెన్యూ ఇతర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు సేఫ్టీ మరియు ఆక్సిడెంట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనేక కారణాలవల్ల ప్రతిరోజు 400 నుండి 500 వరకు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఎక్కువ సంఖ్యలో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్ గా గుర్తించి అక్కడ కావలసిన మెజర్స్ తో నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తద్వారా ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించి వారి ద్వారా పేరెంట్స్ కు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ కూడా సురక్షితంగా ఉండాలి. ఎక్కడికి వెళ్ళినా సంతోషంగా తిరిగి ఇంటికి చేరేలా పరిస్థితులు తెలంగాణలో ఉన్నాయన్నారు. ఈ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ భద్రంగా గమ్యం చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## మొక్కజొన్న సబ్‌సెంటర్లకు గ్రీన్ సిగ్నల్

భైంసా మొక్కజొన్న కొనుగోలుకు సబ్‌సెంటర్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అవసరమైన చోట్ల అదనపు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు.హైదరాబాద్‌లో మార్క్‌ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ముధోల్ నియోజకవర్గంలో సబ్‌సెంటర్ల అవసరాన్ని వివరించినట్లు చెప్పారు. ఇప్పటికే మండల కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో క్వింటాలుకు సుమారు రూ.700 వరకు అధిక ధర లభించే అవకాశం ఉందని తెలిపారు. ముధోల్‌లో 30కి పైగా సబ్‌సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట అమ్ముకోవాలని సూచించారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### నేడు శనివారం రాయినిగూడెం, సర్వాపురం గ్రామాల్లో 'ప్రజా దర్బార్' కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 17 ములుగు**ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు, సర్వాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో శనివారం సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో ములుగు మండలంలోని సర్వాపురం, రాయిని గూడెం గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాలకు చెందిన ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్ పి, డి ఎఫ్ ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

### ఎస్ఐ లవ కుమార్



సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎస్సై లవ కుమార్ అన్నారు .రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన వట్టిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచులు ప్రజాప్రతినిధులతో వాహనదారులతో సమావేశం నిర్వహించారు.రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీహరి సర్పంచులు ప్రజా ప్రతినిధులు పోలీస్ సిబ్బంది వాహనదారులు ఉన్నారు.

## ఆందోల్ నియోజవర్గానికి నీటిని విడుదల చేయాలి

### అందోల్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**అందోల్ నియోజకవర్గంలోని రైతుల, సమస్యలపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు, సింగూర్ ప్రాజెక్టు నుండి, నీటి అసమాన పంపిణీ కారణంగా అందోల్ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు,గత రెండున్నర సంవత్సరాలుగా లెఫ్ట్ కాలువ ద్వారా, ఒక్క చుక్క నీరు కూడా విడుదల కాలేదని, మరోవైపు దిగువ ప్రాంతాలు మరియు ఘనాపూర్ ఆయకట్టు, ప్రాంతాలకు మాత్రం నీరు అందుతున్నదని తెలిపారు, సింగూర్ డ్యామ్‌లో తగినంత నీరు ఉన్నప్పటికీ "రిపేర్ పనులు" పేరుతో ఆలస్యంజరుగుతుండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు,ఈ కారణంగా పుల్కల్, ఆందోల్ మండలాల్లోని విస్తారమైన సాగుభూములు, నీటి లేమితో నిర్జీవంగా మారుతున్నాయని, చెప్పారు, రెండు యాసంగి సీజన్లలో అనేక మంది రైతులు, పంటలు వేయకుండా భూములను పాడుబడినట్టే ఉంచాల్సి వచ్చిందని, పేర్కొన్నారు,




అలాగే ఇటీవల సింగూర్ డ్యామ్ ఖాళీ చేసే సమయంలో,ముందస్తు సమాచారం లేకుండా నీరు విడుదల చేయడంతో, పోచారం, ముద్దాయిపేట్, పుల్కల్, మిమ్ముర్, ఈసాజీపేట్, గంగోజిపేట్ వంటి గ్రామాల్లో వరదలు సంభవించి వందల ఎకరాల పంటలుమునిగిపోయాయని తెలిపారు, అయినప్పటికీ బాధిత రైతులకు ఇప్పటివరకు పరిహారం అందలేదని విమర్శించారు,ప్రభుత్వానికి సూచనలు:

"" రైతులకు "క్రాప్ హాలిడే" లేదా సరైన పరిహారం అందించాలి,

కాలువ, డ్యామ్ మరమ్మతు పనులను వేగవంతం చేయాలి,వచ్చే సీజన్ నుంచి ఆందోల్, ప్రాంతానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి,నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలి,రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించి వారికి ఉపశమనం కలిగించాలని, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కలెక్టర్‌ను కోరారు.......

## తెలంగాణ శాసనసభాపతిని కలిసిన కోతులాపూర్,సీనియర్ నాయకులు భద్రప్ప మాజీ సర్పంచ్ ప్రభాకర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి నీ మర్యాదపూర్వకంగా కలిసిన కొత్లాపూర్ పెద్దలు సీనియర్ నాయకులు భద్రప్ప మాజీ సర్పంచ్ ప్రభాకర్ టీం తో కలవడం జరిగిందని తెలిపారు గ్రామ ప్రజల సంక్షేమం గురించి గ్రామ అభివృద్ధి గురించి వివరించడం జరిగింది అని తెలిపారు ప్రియతమా నాయకులు గడ్డం ప్రసాద్ కుమార్ నేను ఉన్నంతవరకు గ్రామసంక్షేమ విషయంలో మీతో నే నుండి మీకు మీ గ్రామానికి ఎల్లవేళలా కృషి చేసేందుకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇస్తూ సంతోషం వ్యక్తపరచినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దలు భద్రప్ప, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్, నీలి ప్రభు, శేఖర్, సత్యం స్పీకర్ గారిని కలవడం జరిగింది అని తెలిపారు

## లక్ష్యం మీది... నిర్ణయం మీది

## విద్యార్థినులకు కలెక్టర్ మను చౌదరి మార్గదర్శనం



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 17:**విద్యార్థినులు ఎంచుకునే లక్ష్యం వృత్తి ఏదైనా సరే మీ సొంత నిర్ణయం మీ వ్యక్తిగత ఆసక్తి అభిరుచి ఆధారంగా నిర్ణయించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థుల కు ఉద్బోధించారు.

శుక్రవారం నాగోలులో నిర్వహిస్తున్న బాలానగర్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ (బాలికలు) స్కూల్ను కలెక్టర్ సందర్శించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న బోధన పై ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు మీకు ఇష్టమైన స్పోర్ట్స్, గేమ్స్, మీ అభిరుచులలో కూడా మీ ప్రతిభను బయటపెట్టి అందులో కూడా మీరు రాణించేలా మీకు అవసరమైన శిక్షణను అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. మీ పై మీకు ఆత్మవిశ్వాసం ఉండాలని, బిడియాన్ని వదిలి మీకు తెలిసిన విషయాన్ని నలుగురిలో మాట్లాడగలగాలని అప్పుడు మీ పై మీకు నమ్మకం కలుగుతుందన్నారు. చదువుతో పాటు మారుతున్న టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకొని ఎక్కువ శ్రమ పడకుండా స్మార్ట్ వర్క్ చేయాలని తద్వారా టైమ్ సేవ్ అవుతుందన్నారు. ప్రస్తుతం చాట్ జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటి వంటి ఎఐ టూల్స్ ఎక్కువగా వినియోగించడం జరుగుతుందన్నారు. ఎఐ టూల్స్ ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రొగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోండి, అవి మీ భవిష్యత్తు ప్రయత్నాలలో ఎల్లప్పుడూ తోడ్పడతాయని, ఆత్మవిశ్వాసంతో ఉండాలంటే మీకు సబ్జెక్ట్ మీద అవగాహన ఉండాలని, సబ్జెక్ట్ అంటే కేవలం అకాడమిక్స్ మాత్రమే కాదని, ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకొని ఆ అంశం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని అందులో నైపుణ్యతను పొంది మీ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు బోధించారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో రాజేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కాంతమ్మ, తహసిల్దార్ పూల్ సింగ్, ప్రిన్సిపల్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 17:**అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా, శుక్రవారం కాప్రా మండలంలోని త్రిత్వ, భాస్కర్ న్యూరో కేర్ ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది మరియు రోగులకు అగ్ని ప్రమాదాలను నివారించే చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, అలాగే అగ్ని మాపక పరికరాల సరైన వినియోగంపై వివరంగా అవగాహన కల్పించాము. ఈ కార్యక్రమము స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.చంద్ర శేఖర్, ఫైర్ స్టేషన్ చర్లపల్లి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది.

## రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 17 (ప్రజాబలం ప్రతినిధి)**రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరును యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని శుక్రవారం రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ టి.వేణు మాధవ్ తెలిపారు.కేవలం 17 రోజుల్లోనే 541 వ్యవసాయ సర్వీసులు మంజూరు చేయడం విశేషమని,ఇది శాఖ పనితీరుకు,రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1400 సర్వీసులు మాత్రమే మంజూరు కావడంతో,ప్రస్తుత వేగంగా గణనీయమైన పురోగతిని సూచిస్తుందని తెలిపారు.వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ స్తంభాలు,కండక్టర్లు ఉన్నాయని,పనులు నిరవధికంగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు.జూన్ నెల నాటికి 1950 పెండింగ్‌లో ఉన్న అన్ని సర్వీసులను పూర్తిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.వినియోగదారుల భద్రత,శ్రేయస్సే ప్రధాన ప్రాధాన్యం అని,వినియోగదారులకు అండగా నిలుస్తూ మరింత మెరుగైన,పారదర్శక సేవలు అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని టి.వేణు మాధవ్ స్పష్టం చేశారు.

## ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి

### . జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### . సిరిసిల్ల అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -17 (ప్రజాబలం ప్రతినిధి)**ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్

ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు.గర్భిణీల రిజిస్ట్రేషన్,టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి.. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఐ జి పి రమేష్ నాయుడు





**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ -17** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజిపి రమేష్ నాయుడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దర్శనం అనంతరం ఆలయ మండపంలో స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. వారి వెంట డి.ఎస్.పి శ్రీనివాసులు సిఐ వీరప్రసాద్, ఆర్ ఐ సురేష్, ఎస్సైలు ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ , ఆలయ పర్యవేక్షకులు ఎం రాజేందర్ లు ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి:

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు, రోజువారీగా ఆసుపత్రుల్లో సగటున నమోదవుతున్న ఓపి లు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లోకి వైద్యం కోసం వచ్చే రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఆసుపత్రులలో అవసరమైన మందులు అవసరాన్ని బట్టి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రులకు వచ్చే జనాలకు వివిధ విభాగాల సమాచారం తెలిసేలా బోర్డులు ఖచ్చితంగా ఉండాలని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల కొరకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ హీమోపిలియా దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 17 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రపంచ హీమోపిలియా దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నుంచి గాంధీ చౌక్ వరకు హిమోపిలియా అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ హిమోపిలియా అనే వ్యాధి శరీరంలో రక్తస్రావం జరగడం చేత రక్తం గడ్డ కట్టే అవకాశం లేకపోవడం చేత రక్తస్రావం జరుగుతుందని, ఈ వ్యాధి తల్లిదండ్రుల నుండి పిల్లలకు వచ్చే వ్యాధి, చిన్నపిల్లల లో దెబ్బ తగిలిన ఎక్కువగా కనిపిస్తుంది, మోకాలు, మడిమలలో రక్తస్రావం జరిగినట్లయితే కీళ్లు పనిచేయవని, తరచూ రక్తస్రావం జరగడం వల్ల పిల్లలలో రోజువారి పనులు చేయలేకపోవడం, గర్భాధారణ సమయంలో సరైన పరీక్షలు నిర్వహించుకోవాల్సిందిగా, సరియైన సమయంలో హిమోఫిలియా వ్యాధికి చికిత్స అందించి అవయవాల లోపాలను అరికట్టవచ్చని, రెగ్యులర్ గా చెకప్ లు చేయించుకోవాల్సిందిగా, ఈ వ్యాధికి పరీక్షలు, టెస్టులు, చికిత్స చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా హిమోఫిలియా వ్యాధిపై అవగాహన ర్యాలీ ఉద్దేశించి తెలిపినారు. ఈ ర్యాలీలో సిరిసిల్ల జిల్లా పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రేఖ, డాక్టర్ సాహితీ,ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com